

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 28 సెప్టెంబర్ 2024 15 పేజీలు


కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు

## త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- అవినీతి ఆస్కారం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఎన్జీటి కేసు తదితర అంశాలు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా
- ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కమిటీ పనితీరుపై మంత్రి అసంతృప్తి
- కరీంనగర్ స్మార్ట్ సిటీపై సమీక్షా సమావేశం

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి







అంగన్ వాడి కేంద్రానికి

## సొంత గూడు కరువు..!

- రాజుపేటలో అసంపూర్తిగా అంగన్ వాడి భవనం
- ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిన పనులు
- పట్టించుకోని అధికారులు

2లో

సూర్య గంభీరావుపేట



పెండింగ్ టి.యూ.ఎఫ్.ఐ.డి.సి

## పనులు త్వరగా పూర్తి చేయాలి

- అనుమతులు లేకుండా మున్సిపాలిటీలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టవద్దు
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో (మిగతా 2లో)

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో 2లో

## రక్త హీనత లేకుండా చూసుకోవాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య చొప్పదండి




ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ

## ఆశయ సాధనకు కృషి చేద్దాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య రాజన్న సిరిసిల్ల

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రజలందరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, (మిగతా 2లో)



# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

*(మొదటి పేజీ తరువాయి)*

వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.కార్మిక, ధార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో జరిగిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన,కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అధ్యక్షతన జరిగిన సభలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో యువత అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే గొంతులుగా మారాలని పిలుపునిచ్చారు.మూడేండ్ల వయస్సులోనే తల్లిని కోల్పోయిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఉన్నత స్థానానికి చేరుకున్నారని కొనియాడారు. భారత స్వాతంత్ర ఉద్యమంతో పాటు నైజాం వ్యతిరేక సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ సాధన తొలి మలిదశ లాంటి నాలుగు చారిత్రక ఉద్యమాల్లో పాల్గొన్న మహా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు అన్నారు. రాజకీయ జీవితంలో కూడా ఎమ్మెల్యేగా,మంత్రిగా,డిప్యూటీ స్పీకర్గా పలు పదవులను అలంకరించి ప్రజాసేవ కోసం పరితపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన త్యాగశీలిగా అభివర్ణించారు. రాష్ట్రంలో సహకార సంఘాలను బలోపేతం చేయడానికి,చేనేత వస్త్రాలను ప్రోత్సహించడానికి నడుము కట్టి నేతన్నల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు సాగుతోందని,సమాజంలోని అన్ని వర్గాల వారికి సమ న్యాయం అందించేందుకు కృషి చేస్తుందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ తన పాదయాత్ర సమయంలో దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని పిలుపునిచ్చారని,ఆమేరకు రాష్ట్రంలో కూడా కుల గణనకు ముందుకు వచ్చామన్నారు. కుల గణ నలతో ఎవరి ఇస్సా ఎంతో తేలబోతుందని, బడుగు బలహీన వర్గాలకు వారి వాటా ప్రకారం న్యాయం జరగబోతుందని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. నేతన్నలు అత్యధికంగా ఉన్న సిరిసిల్ల పట్టణంలో మార్కండేయ దేవాలయాన్ని త్వరగా పూర్తి చేసేందుకు అందరూ ముందుకు రావాలని,ఈ మహత్కార్యంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. పట్టణంలోని నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్న ఆయన,ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ,అన్ని పార్టీల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రానికి సొంత గూడు కరువు...!

**సూర్య, గంభీరావుపేట**

ఐదేళ్ల లోపు చిన్నారులకు ఉచిత విద్య అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్ వాడి కేంద్రాలకు సొంత గూడు కరువయ్యింది. పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఓ మూలన పడాల్సి వస్తుందని అంగన్ వాడి కేంద్రాల నిర్వహకులు వాపోతున్నారు. గత ప్రభుత్వం కొంతమేర నిధులు మంజూరు చేసింది. నిధులు సరిపోక దీంతో భవనం పూర్తి కాక అసంపూర్తిగా మిగిలింది. గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో అంగన్ వాడి భవన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. గత ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో రూ. 7.60వేల రూపాయలు మంజూరు చేసింది. దాంతో గోడలు లెంటల్ స్లాబ్ వరకు మాత్రమే పనులు చేసి నిలిపివేశారు. ప్రస్తుతం అంగన్ వాడి కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ఓ ఇరుకు గదిలో కొనసాగుతోంది. ప్రభుత్వం స్పందించి ఇంకో రూ. 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తే పనులు పూర్తవుతాయి. అంగన్ వాడి భవనం పూర్తిచేయాలని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. అసంపూర్తి నిర్మాణంలో ఉన్న అంగన్ వాడి భవనాన్ని పూర్తిచేసి కేంద్రాన్ని పక్కా భవనంలోకి మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ లో మొత్తం 47 పనులు ప్రారంభించగా 25 పనులు పూర్తయ్యాయనీ ,మరొక 20 పనులు ప్రస్తుతం వర్క్స్ నడుస్తున్నాయని, రెండు పనులు ప్రారంభం కాలేదని కరీంనగర్ మున్సిపల్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్మార్ట్ సిటీలో ఇప్పటికే పూర్తైన ,ప్రస్తుతం నడుస్తున్న పనులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సలహాలు సూచనలు చేశారు.ఇప్పటికే అంబేద్కర్ స్టేడియంలో చేపట్టిన పెండింగ్ పనులు నెలరోజుల్లోపు పూర్తి చేయాలని డెడ్లైన్ విధించారు. స్మార్ట్ సిటీ లో భాగంగా కరీంనగర్ లో 27 స్కూల్ లు డెవలప్మెంట్ చేయగా అందులో ఎన్ని పూర్తయ్యాయి..డెవలప్మెంట్ లో భాగంగా చేసిన అభివృద్ధి మౌలిక వసతులు ఏం చేశారని ఆరా తీశారు. స్మార్ట్ సిటీ లో భాగంగా పూర్తైన స్కూల్ లు ఇతర పనులను త్వరలోనే ప్రారంభించుకోవడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్మార్ట్ సిటీ లో భాగంగా అభివృద్ధి చేసుకున్న సర్కస్ గ్రౌండ్ నగర ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడుతుంది దాని మెయిన్టనెన్స్ కి వస్తున్న ఆదాయం తదితర వాటిపై ఆరా తీశారు.ఈ లెర్నింగ్ స్మార్ట్ క్లాస్ రూం ల గురించి అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ సిటీ లో భాగంగా కరీంనగర్ లో అభివృద్ధి చేస్తున్న జంక్షన్ లు ఓల్డ్ పవర్ హౌజ్ జంక్షన్ ,హెచ్ కెఆర్ జంక్షన్ ,సదా శివంపల్లి జంక్షన్ , తెలంగాణ చౌక్ తదితర వాటిపై ప్రొజెక్టర్ ద్వారా వీక్షించారు. కొన్ని జంక్షన్ లకు అనుమతి లేకుండా ఇష్టారీతిన అంచనా విలువ పెంచారని వాటి వివరాలు సేకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ ను ఆదేశించారు.నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ విషయంలో పీపీసీ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సరైన విధానాలు పాటించకపోవడం వల్లే డంపింగ్ యార్డ్ మంటలు అంటుకొని కరీంనగర్ పట్టణం పొగ భారిన పడుతుందని తెలిపారు. డంపింగ్ యార్డ్ పై ఏం చేస్తే బాగుంటదన్న దానిపై అధికారుల తో చర్చించారు. స్మార్ట్ సిటీ లో భాగంగా రోడ్ల పై వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు ఏబీడీ ప్రాంతాలు లేబర్ అడ్డా రోడ్ నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు పై చేసిన దానిపై ఆరా తీశారు. కరీంనగర్ లో నిర్మించిన కమాండ్ కంట్రోల్ లో సిటీ నుండి అనుసంధానం పై అయినా కెమెరా లు ఎన్ని ..ఎన్ని ప్రాంతాల్లో మైక్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. వైఫ్ హాట్ స్పాట్ ప్రాంతాలు ఎన్ని ఏర్పాటు చేశారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన వర్షపు నీటి ఇంకుడు గుంతల పనితీరు అందులో ఉపయోగిస్తున్న మెటీరియల్ ,ఎన్ని నీళ్ళు లోపలికి వెళ్తుంది తదితర వివరాలు ఆరా తీశారు. ధోభీఘాట్ పెండింగ్ ఎలక్ట్రిక్ కనెక్షన్ లపై సూచనలు చేశారు.ప్రస్తుతం నడుస్తున్న పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ మెయింటెయిన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీటీ కేసుపై డిసెంబర్ వరకు ఉండడంతో దానిపై ఏం చేస్తే బాగుంటదని అధికారులతో చర్చించారు. ప్రస్తుతం కడుతున్న కట్టడాలు త్వరలోనే విజిట్ చేస్తానని ఎక్కడ నిర్లక్ష్యం కనిపించిన సహించేది లేదని హెచ్చరించారు.మానేరు రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లో మంజూరైన నిధులు ఇప్పటి వరకు చేసిన పనులు ఇంకా చేయాల్సినవి బ్యూటిఫికేషన్ తదితర వాటిపై ఆరా తీశారు.రైలింగ్ ,ల్యాండ్ స్కెపింగ్ ,మ్యూజికల్ పార్క్ తదితర యానిమేషన్ చిత్రాలను చూశారు.మానేరు రివర్స్ ఫ్రంట్ డెవలప్మెంట్ లో కేబుల్ బ్రిడ్జి బయట వరకు ఉండే నీటి నిల్వ తదితర వాటిపై సూచనలు చేశారు.సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మున్సిపల్ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక , కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్పెయ్, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , ఇరిగేషన్ ,టూరిజం ,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ టి.యు.ఎఫ్.ఐ.డి.సి పనులు త్వరగా పూర్తి చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

సమీక్షించారు.అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో పెండింగ్ ఉన్నటువంటి టి.యు.ఎఫ్.ఐ.డీ.సీ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు పెద్దపల్లి మున్సిపాలిటీలో ప్రజలు ఇంటి పనులు సకాలంలో చెల్లించే చర్యలు తీసుకోవాలని, అలాగే కమర్షియల్ దుకాణాలను గుర్తించి, వాటి ప్రాపర్టీ టాక్స్ రివిజన్ చేసి టాక్స్ పెంపుదల ప్రక్రియ రెండు నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని దుకాణ యజమానులు ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మున్సిపల్ ఆదాయం పెంపుదలకు దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. పట్టణంలో నర్సరీల పై ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టణంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. గౌరెడ్డి పెట్ దగ్గరలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్, వ్యవసాయ మార్కెట్ లోని నిర్మాణంలో ఉన్న వెజ్ %% నాన్ వెజ్ మోడ్రన్ మార్కెట్ , ఎస్సీ బాలికల హాస్టల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ టి.పి.ఎస్. వినయ్, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో

# రక్త హీనత లేకుండా చూసుకోవాలి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మున్సిపల్ పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ,పోషణ మహ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇళ్లు సమాజం ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ముఖ్యం గా గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శిశువు అనారోగ్యం బారిన పడకుండా ఉంటుందన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి,వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ సాజిదా, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్స్, సిడిపిఒ కస్తూరి, ఏసి డిపిఒ నర్సింగరాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి, శశికిరణ్మయి మహిళాభివృద్ధి స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆల్ వింగ్స్ అధికారులు, పోషణఅభియాన్ సిబ్బంది,అంగన్వాడి టీచర్లు, మండలంలోని అన్ని గ్రామాల గర్భిణీ స్త్రీలు అందరూ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మన జిల్లాలో స్పెషల్ గా కలెక్టర్ పెట్టిన శుక్రవారం సభ యొక్క ప్రాముఖ్యత గురించి, గర్భిణీ దశ నుండి బాలింత దశ వరకు ఉన్న వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి, పోషకాహార ప్రాముఖ్యత, అనీమియా రక్తహీనతల గురించి కిచెన్ గార్డెన్,పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు నార్మల్ డెలివరీస్ ఆరోగ్య మహిళ ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండలం లోని అన్ని గ్రామాలలో అర్హులైన 100 మంది గర్భిణీ స్త్రీలకు ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య సామూహిక శ్రీమంతాలు చేశారు.శ్రీమంతంలో అందరికి ట్రస్ట్ తరపున చీర, గాజులు పువ్వులు పండ్లు అందజేశారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయవేత్త కొండ లక్ష్మణ్ బాపూజీ అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నగరంలోని ఎన్టీఆర్ బైపాస్ చౌరస్తాలో గల లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం నాయకులతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నినాదాలు చేస్తూ... లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను స్మరించు కన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం సోమన్ పల్లి గ్రామానికి చెందిన మహిళ సంఘ సభ్యురాలి ఐకాన్ బ్యూటి పార్లర్ ని జగిత్యాల పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయము దగ్గర శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం మహిళా శక్తి అనే కార్యక్రమం ద్వారా బ్యాంక్ లింకేజీ,బ్యాంక్ రుణాలు అందించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వివిధ రకాల యూనిట్లను నెలకొల్పి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్రాంచి వారు జిల్లాలోనే లక్పతి దీదీ కార్యక్రమం కింద ఈ యూనిట్ కోసం రుణాన్ని అందించడం చాలా అభినందనియమని అలాగే ఇంకా మహిళ



సంఘాల వారు మంచి మంచి యూనిట్ల ను నెలకొల్పి అభివృద్ధి చెందాలని, అందుకోసం మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సోమన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీ సీతారామ గ్రామ ఐక్య సంఘం ద్వారా 1 లక్ష రూపాయలు, యు బి ఐ మెయిన్ బ్రాంచి జగిత్యాల వారు లకపతి దీదీ కింద 2 లక్షల రుణం జిల్లాలో నే మొదటి యూనిట్ కోసం ప్రత్యేక రుణాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం 4.50 లక్షల రూపాయలతో భారతి స్వశక్తి సంఘ సభ్యురాలు సిద్ధం. సునీత జగిత్యాల పట్టణంలో సునీత ఐ కాన్ బ్యూటీ కేర్ సెంటర్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘు వరణ్,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, నాయకులు టివి సత్యం, టివి సూర్యం, బాల ముకుందం, కూతురు రాజేష్, రమణ, శ్రీనివాస్ రావు,సత్తన్న,రవి,మహేష్, యు బి ఐ బ్రాంచి చీఫ్ మేనేజర్ సుభాష్, ఫిల్డ్ ఆఫీసర్ లక్ష్మి, ఏపిఎం వి.గంగాధర్, సిసిలు శ్రీనివాస్, గంగారాం, మరియా, విద్యా సాగర్, రవీందర్, అసిస్టెంట్ మేనేజర్లు రాణి, సాహిత్య, రూరల్, అర్బన్ మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తవ్వ, భవాని, వివో అధ్యక్షురాలు సునీత, వివోఏలు కవిత, గంగజల, స్వప్న,యూనిట్ సభ్యురాలు సునీత తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన జీవనశైలి ద్వారానే రోగాలకు దూరం

## - డాక్టర్ వినీల

**సూర్య జగిత్యాల**

నాణ్యమైన జీవనశైలి ద్వారానే రోగాలకు దూరంగా ఉండవచ్చని డాక్టర్ వినీల అన్నారు. జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య స్ఫూర్తి సదస్సులో ప్రధాన వక్తగా డాక్టర్ వినీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహజ జీవనశైలి ద్వారానే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని యువతులలో ప్రధానంగా థైరాయిడ్ హార్మోను లోపాలు, వెంట్రుకలు రాలిపోవడం, ఊబకాయం, వివాహం తర్వాత గర్భధారణ సమస్యలు వివిధ రకాల వ్యాధులు సంక్రమించడానికి ప్రధానంగా రోజువారి జీవనశైలి కారణమన్నారు. కళాశాలలో స్త్రీ వ్యాధుల పట్ల అనేక అపోహలను తొలగిస్తూ విద్యార్థినుల సందేహాలకు ఆమె పరిష్కారాలను



సూచించింది. వీడియో క్లిప్పింగుల ద్వారా ఆరోగ్య సమాచారం అందించారు.వివిధ రకాల వ్యాయా మాలు ఉదయం నుంచే ప్రారంభించాలని,రోడ్డుమీద అమ్మే కాలుష్య పదార్థాలను స్వీకరిం చరాదని, శుద్ధమైన నీటిని సేవించాలని, తగినం త నిద్ర విశ్రాంతి ద్వారా అనేక రోగాల నివారిం చవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షత వహిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో వివిధ రకాల జంక్ ఫుడ్ స్వీకరిం చడం ద్వారా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అప్రమత్తతే అన్ని వ్యాధులకు నివారణ అనీ, నిరంతరం ఆరోగ్యం పట్ల యువత శ్రద్ధ వహించాలన్నారు. హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో పి సి ఓ డి సమస్యల అవగాహన కోసం ఈ కార్యక్రమం విద్యార్థినులకు ఏర్పాటు చేశామని జీవ శాస్త్ర విభాగ అధిపతి నీరజ అన్నారు. కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీలత మాట్లాడుతూ, సంప్రదాయ ఆహార అలవాట్లు వుంటే ఎలాంటి అనారోగ్యాలు రావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీల ను కళాశాల ప్రిన్సిపల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జమున, సుజాత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవాలో వరల్డ్ టూరిజం డే

**సూర్య కోరుట్ల టౌన్**



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను శుభ్రపరచడంతో పాటు, మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చునని ఆయన తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,రమేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, బలహీనవర్గాల సంక్షే మం కోసం పాటుపడిన కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జగిత్యాల ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్డీఓ పులి మధుసుధన్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏవో తఫజ్ఉల్ హుస్సేన్, కుమారస్వామి, అచ్యుత రెడ్డి,చరణ్, మూర్తి,గౌస్ షరీఫ్,అర్చన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వరాష్ట్రం కోసం పోరాడిన పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ

**సూర్య జగిత్యాల టౌన్**



స్వరాష్ట్రం కోసం పోరాడిన పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ వద్ద వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టుకకు జలదృష్యంలో తన భూమి స్థలాన్ని కేసిఆర్‌కి తృణప్రాయంగా ఇచ్చిన అసలుసిసలైన తెలంగాణ ఉద్యమకారుడు బాపూజీ అని కొనియాడారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండలకేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్,ఎంపిడిఓ పద్మావతి,ఎంపీ ఓ నీరజ,కార్యాలయ సిబ్బంది అబ్దుల్ ఖయ్యూమ్,ఎం డీ మెహన్,షబానా బేగం,అర్చన,రాజు,సుమలతలు పాల్గొన్నారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరనీయం

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ గాంధీ స్వతంత్ర సమర యోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరనీయం అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వారి జయంతి సందర్భంగా శుక్రవారం జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్‌లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి 90 ఏళ్ళు వయసులో జంతర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గిరి నాగభూషణం, నాయకులు బండ శంకర్ పద్మశా లి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, పద్మశాలి కుల సంఘ నాయకులు పాల్గొన్నారు

## దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహిస్తున్న దుర్గ నవ రాత్రి ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులు,పాత్రికేయులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గణేశ్ నవదుర్గ మండలి అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లడుతూ గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో గత 47 సంవత్సరాలుగా దుర్గా శరన్న వరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు తొమ్మిది రోజుల, తొమ్మిది అవతారాలలో భక్తులకు దర్శమివ్వనున్నట్లు ఆయన తెలిపారు.కోరుట్ల పట్టణ,పరిసర ప్రాంతాల భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేసి, అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్,పూజారి రామ్ శర్మ,సభ్యులు కటుకం గంగారాం, సంకు అశోక్,చింతగింది సత్యనారాయణ,గాజుల రమేష్,చింత కృష్ణ,కటుకం రాజశేఖర్,విజయ్, కార్తీక్, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



సీనియర్లు కళాశాలకు జూనియర్లచే సక్రమంగా ఉంటూ చదువులో రాణించేలా ప్రోత్సహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. విద్యార్థులు వచ్చే ఏడు సంవత్సరాలు శ్రద్ధగా చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని పేర్కొన్నారు. శుక్రవారం గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ ఎంతో కీలకమని ఇక్కడినుండే జీవితం ప్రారంభమవుతుందని తెలిపారు. కళాశాలలో చేరిన వారికి తొలి పండగ ఫ్రెష్ డే అని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకి ముఖ్యంగా మొబైల్స్‌కి దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు డీజే పాటలకు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అతిధులు నాగభూషణం, రమేష్ బాబు, రామకృష్ణ, వెంకటకృష్ణతోపాటు కళాశాల అధ్యాపకులు రమేష్, రాంప్రసాద్,సంతోష్ కుమార్,శ్రీనివాస్, బాలరాజు,ప్రసాద్, లక్ష్మణ్, రత్నాకర్,తిరుపతి పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి పాలకవర్గ సమావేశం

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి పాలకవర్గ సమావేశం శుక్రవా రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వంకు, ప్రభుత్వం విప్‌కు ధన్యవాదములు తెలుపుతూ తీర్మానం చేశారు. రాబోయే సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మార్కెట్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, పాలక వర్గ సభ్యులు, గొల్లపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సాయిబాబా, మార్కెట్ కార్యదర్శి ఫెయిజోద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను బిఆర్ఎస్ పాలకులు దోచుకున్నారు

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**

పెద్దపల్లి నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే హయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను అడ్డగోలుగా తాలు తరుగు పేరుతో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై దోచుకున్నారని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్లో జూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొంజర్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన 128వ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లులు ఏం మారలేదని మరి అప్పుడు రైతులను అడ్డగోలుగా దోచుకుంటే నేను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం రైతులకు కిలో తరుగు లేకుండా రైస్ మిల్లర్ల దోపిడిని ఎలా అరికట్టగలిగానని గత పాలకుల పై మండిపడ్డారు. రైతులకు మేలు చేస్తే లోక్ సభ ఎన్నికలు ఉన్నాయని ఓట్ల కోసమే రైతులకు వడ్లు కటింగ్ కాకుండా చూసుకున్నారని ప్రతిపక్షాలు బదనాం




చేశాయన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో కూడా కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కటింగ్ కాకుండా పూర్తి బాధ్యత వహిస్తానని చెప్పడంతో రైతులు కేరింతల కొడుతూ కరతాల ధ్వనులతో కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ పరిధిలోని పెద్దాపూర్, కుమ్మరికుంట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలకు,గోదాముల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని సొసైటీకి కేటాయించాలని సొసైటీ చైర్మన్ కొంజర్ల వెంకటయ్య ఎమ్మెల్యేని కోరగా వారంలోగా ఉత్తర్వులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నష్టాల బాటలో ఉన్న సొసైటీని చైర్మన్ తన వ్యాపార నైపుణ్యంతో పెద్దపల్లి జిల్లాలో ఎరువుల అమ్మకాల్లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. గత ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద పుట్టి అబద్ధాలు చెబుతూ రైతులను నిలువు దోపిడి చేసిందని ఏద్దవా చేశారు. వర్షాకాలం సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని, త్వరలోనే రైతు భరోసా కూడా అందిస్తామని తెలిపారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని బదనాం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, వైస్ చైర్మన్ ముత్తిలింగం, డైరెక్టర్లు గడ్డం నర్సింహారెడ్డి,గుమ్మడి శంకరయ్య, కొమ్ము ఐలయ్య,పొట్టాల బీరయ్య,ఉయ్యాల వెంకటేశం,కూసుకుంట్ల సోని,సంకెళ్ల కనకమ్మ, డిసిఒ రామ్మోహన్,సొసైటీ మానిటరింగ్ ఆఫీసర్ స్రవంతి,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, మాజీ ఎంపిటిసి దండే వెంకటేశ్వర్లు, మాజీప్రజాప్రతినిధులు,సొసైటీ కార్యదర్శి గీస సురేష్, సిబ్బంది కరుణాకర్,శ్రీనివాస్,అనిల్, సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితో పాటు శానిటేషన్ సక్రమంగా జరగాలి

## - ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి - జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామాల అభివృద్ధికి ప్రతి స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ తోడ్పడాలని పెద్దపల్లి జిల్లా పంచాయితీ అధికారి(డీ.పీ.ఓ) వీరబుచ్చయ్య అన్నారు. రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీల రివ్యూ సమావేశం పన్నూరు గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శానిటేషన్ విషయంలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ప్రభుత్వము ప్రకటించిన ఎల్.ఆర్.ఎస్ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. ఇంటి పన్నులు 100% వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఎవరైనా ఇంటి పన్ను విషయంలో అజాగ్రత్త వహిస్తే, వారికి ఇబ్బందులు తప్పవు అన్నారు. గ్రామాలలో సేగ్రియేషన్ షెడ్ ను వినియోగంలోకి తేవాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీ ఆవరణలో ఓటర్ లిస్టు పబ్లికేషన్ చేయాలని కోరారు. శానిటేషన్,ఎంపీడబ్ల్యూ సిబ్బందికి సబ్బులు



,ఆయిల్ ఇతరాత్ర వస్తువులు అందించాలని అన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన కోరారు. ఇందులో రాబోయే బతుకమ్మ పండగ ను దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామ పంచాయతీలలో బతుకమ్మ ఆడే ప్రదేశాలలో బుష్ క్లియరెన్స్, లైట్లు ఏర్పాటు చేయించాలని ఆయన సూచించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా షెడ్యూల్ ప్రకారం రోజు వారీ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని, ఇంటింటికీ డ్రై డే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలి అని, సపాయి కార్మికులకు అన్ని గ్రామ పంచాయతీలలో సబ్బులు,కొబ్బరినూనె మరియు బెల్లం పంపిణీ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్స్ భాధ్యతలను వివరించారు.స్వచ్ఛ త హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ మరియు మానవహారం చేయించడం జరిగింది. ప్రతీ గ్రామ పంచాయతీ లో ప్లాస్టిక్ నిషేధించి వాటి స్థానంలో స్టీల్ గ్లాసులు ప్లేట్స్ వినియోగించాలని తెలిపారు.ఈ సమావేశంలో మంథనిడీ.ఎల్.పీ.ఓ కొమ్మెర సతీష్, తహసీల్దార్ బోర్కరి. రాంచెందర్ రావు,ఎంపీడీఓ బి.శైలజ రాణి,ఎంపీఓ దేవర కొండ ఉమేష్,డాక్టర్. ప్రదీప్, పశు వైద్యాధికారి యార.దుర్గ ప్రసాద్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏ.ఈ రవికుమార్, మర్రి శృతి,కోరండ్ల.మహేందర్ రెడ్డి,ఐసీడీఎస్ సూపరవైజర్ కొప్పుల అనిత, ఐకేపీ ఏపీఎం స్వరూప రాణి, ఉపాధి ఏపీఓ రాసపల్లి లక్ష్మన్, టీఏలు లింగాల.సుప్రియ,మల్క,అఖిల పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో పెద్దపల్లి పట్టణంలోని కమాన్ వద్దగల బాలాజీ హాస్పిటల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మిగతా చికిత్సలు అవసరం ఉన్న వారిని కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్కు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ హాస్పిటల్ బాలకృష్ణ, క్యాంపు కోఆర్డినేటర్ శ్రీనివాస్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశన్నపల్లిలో ఎన్ డి పి ఎస్ ప్రోగ్రాం నిర్వహణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం ఆశన్న పల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూలు లో అధికారులు ఎన్ డి పి ఎస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు దాని ఉత్పత్తుల పైన, గంజాయి దాని ఉత్పత్తుల పైన, సింథటిక్ డ్రగ్స్ దాని ఉత్పత్తుల పైన లీవ్స్ మొదలగు వాటిపైన పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పిల్లలు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ ఏడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పరిధిలో గల వరి పంట ను మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ పరిశీలించారు. ఇందులో భాగంగా వరికి అకు ఎండు తెగులు (బాక్టీరియా లీఫ్ బ్లైట్,బీ.ఎల్బీ) తాకినట్లు గమనించటం జరిగింది. దీనికి ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటోమైసిన్ లేదా స్ట్రెప్టో మైసీన్, కాపర్ హైడ్రాక్సైడ్ తో కలిపి పిచికారి చేయాలని, పాము పొడ తెగులు కు ఎకరానికి 400 ఏం.ఎల్ హెక్సాకెనజోల్ పిచికారి చేయాలని తెలిపారు.సందర్శనలో మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ఏ.ఈ.ఓ అరవింద్,రైతులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ కొరకు స్థలం చదును

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేటలోని పల్లెమీద బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ కొరకు స్థలాన్ని చదును చేయించాల్సిందిగా మహిళలు తన దృష్టికి తీసుకురావాడంతో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు స్థలాన్ని చదును చేయించినట్లుగా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

## వరి ఆకు ఎండు తెగుళ్ళ పై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రైతులు వరి పంటలో సోకే ఆకు ఎండు తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారి నాగార్జున తెలిపారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్ద రాతి పల్లిలో రైతులు సాగు చేసిన వరి పంట పొలాలను ఆయన ఏఈఓ లతో కలిసి పరిశీలించారు. వరికి అకు ఎండు తెగులు (బాక్టీరియా లీఫ్ బ్లైట్ BLB) గమనించటం జరిగిందనీ అందుకు ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటో మైసిన్ లేదా స్ట్రెప్టో మైసీన్ పిచికారి చేయాలనీ, అలాగే పాము పొడ తెగులుకు ఎకరానికి 400 ml హెక్సాకెనజోల్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఒకవేళ తెగుళ్లు అధిక మోతాదులో ఉంటే ఎకరానికి 1000ml హెక్సాకెనజోల్ ఇసుక లో కలిపి చల్లాలి లేదా కాసుగమైసిన్ పిచికారి చేయాలనీ, నల్లి నివారణకు పెన్ పైరోక్సిమేట్ ఎకరానికి 350 ml పిచికారీ చేయడం వల్ల నివారించవచ్చు అన్నారు. వరిలో సుడి దోమ గమనించటం జరిగిందని దా నికి ట్రై ఫ్లుమేజో పైరిం మందు పిచికారి చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తప్పనిసరి వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య మంథని**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో శుక్రవారం రోజున ఐక్యూఏసి మరియు రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ముకుందం, రజిత, మానస కృష్ణ, సహజ, బిందు మాధవి, ఫర్జానా అధ్యాపకేతర సిబ్బంది శ్రీనివాస్, ముజాహిద్, సుధాకర్, రాజు, దుర్గరాజు, సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి

**- ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం**

**- పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో సివిల్, ట్రాఫిక్, ఏఆర్ పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేలా సైలెన్సర్లను అమరుస్తూ వాహనాల నెంబర్లను ట్యాంపరింగ్ చేస్తూ ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. తనిఖీలలో ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రావులచెరువులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహణ

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పట్టణంలోని మహిమాన్విత మహాలక్ష్మి దేవాలయం వెనుక గల రావుల చెరువులో వరల్డ్ టూరిజం డే సందర్భంగా స్వచ్ఛత హి సేవ 2024 క్లీనింగ్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మన మంథని లోనీ చెరువులను, వాగులను, గోదావరీ నదిని అందరూ తమ వంతు బాధ్యతగా పరి శుభ్రంగా ఉంచుకోవాలనీ, వీటి వల్ల జల వనరులు స్థిరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు గుండా విజయ లక్ష్మీ పాపరావు, నక్క నాగేంద్ర శంకర్, చొప్పకట్ల హనుమంతు, వి.కే రవి మరియు వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పాలనా కెరటం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య మంథని**

కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు గుండా విజయ లక్ష్మీ పాపరావు, నక్క నాగేంద్ర శంకర్, చొప్పకట్ల హనుమంతు, వి.కే రవి మరియు వార్డు ఆఫీసర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయండి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కు సీపీఐ నేతల వినతి**

**సూర్య కరీంనగర్ టౌన్**

సామాన్య,పేద,మధ్యతరగతి కుటుంబాల పోషణ కోసం నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కోరారు.నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు శుక్రవారం కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కు సీపీఐ నేతలు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్న టుతున్నాయని, సామాన్య పేద,మధ్యతరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడుతుందని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలపై 12% టాక్సీ విధించడంతో వ్యాపారస్తులు



ఇష్టారాజ్యంగా ధరలు పెంచి,నిత్యవసర వస్తువులను బ్లాక్ (గోదాముల్లో నిల్వ ఉంచి) చేసి ప్రజలను దోపిడీ చేస్తున్నారని, బతుకమ్మ,దసరా పండగల నేపథ్యంలో ప్రజలు నిత్యవసర వస్తువులు కొనాలంటేనే భయపడుతున్నారని, ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ధరలు విపరీతంగా పెంచడం అత్యంత దారుణమని, ఉల్లిగడ్డ,ఎల్లిగడ్డ,ఆలుగడ్డలు,జీలకర్ర,పప్పులు,వంట నూనెలు,బియ్యం రేట్లు విపరీతంగా పెంచుతున్నారని, ఒకవైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా టాక్స్ లు పెంచి ధరల పెరుగుదలకు కారణం అవుతుంటే మరోవైపు వ్యాపారస్తుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు ధరల నియంత్రణకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు లు ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య సైదాపూర్**



సైదాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ యాదగిరి మాట్లాడుతూ,ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ మెంట్ సాగర్ సాగర్ రావు

## సొంత నిధులతో రోడ్డు పనులు

**సూర్య కొత్తపల్లి/ గంగాధర**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలతో ఈ గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు ను గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకుడు ,న్యాయవాది ఎట్టపు కనకయ్య తన సొంత ఖర్చులతో గుంతలు పడి ఉన్న రోడ్డులో మట్టి పోసి తాత్కాలిక మరమ్మత్తులు చేయించి గ్రామప్ర జలకు అండగా నిలిచాడు. ప్రస్తుత చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హయం లోనైనా మా గ్రామానికి ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రోడ్డు కల నేరవేరుతుందేమో అని ఆశతో గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు, స్ఫూర్తిదాత కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, పర్లపల్లి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంత రమేష్, సందమల్ల బాబు, దుబాసి బాబు, బిఆర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేడ్ల వినోద్ రెడ్డి, గంట కిరణ్ రెడ్డి, చల్లూరి విష్ణు వర్ధన్, దొమ్మటి వెంకన్న, ముక్క రమేష్, ముక్క రవితేజ, ఎర్ర అనిల్, రాజేష్, మణిదీప్, అజిత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ కు రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ లో ప్రథమ బహుమతి

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో భారతీ విద్యా మందిర్, బిహెచ్ఇఎల్ - హైదరాబాద్ లో నిర్వహింపబడిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ లో మన శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరినగర్ కు చెందిన కుమారి నాడెం సాధన (మోడల్ బేసడ్ ఆన్ సెన్సార్స్ ) ప్రథమ బహుమతి సాధించినది. కుమారి గాజుల ఆశ్రిత ( మోడల్ బేస్డ్ ఆన్ అగ్రికల్చర్ టెక్నాలజీ) ద్వితీయ బహుమతి పొందినది. వీరి ఎంపిక పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి , సమితి అధ్యక్షులు డా . చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, డా. విష్ణువర్ధన్ రెడ్డి , ముక్క హరీష్ బాబు, రాపర్తి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. వీరు అక్టోబర్ 19,20 తేదీలలో కర్ణాటక - మంగుళూర్ లో జరిగే దక్షిణ మధ్య క్షేత్ర సైన్స్ ఫేర్ లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బంది

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం పూర్తిగా వైఫల్యం చెందింది అని బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ లు తీవ్రంగా ఆరోపించారు. జమ్మికుంట పట్టణంలోని 26 వ వార్డులో బిజెపి శ్రేణులు పర్యటించి అక్కడున్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకొన్నారు వర్షం పడితే చాలు కాలనీలోని అనేక ఇందులో వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వార్డులోని కల్లూరి సదానందం అనే వ్యక్తి ఇల్లు వర్షం నీటితో కూలిపోయే ప్రమాదం ఏర్పడిందని, కానీ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఇంత పెద్ద సమస్యను చూసి చూడనట్టు వివరించడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పల్లపు రవి, అప్పం మధు యాదవ్ మోతే స్వామి తూడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు బూరుగుపల్లి రామ్ ఉడుగుల మహేందర్ ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ కన్నెబోయిన బద్రి మురికి మహేష్ కేశ స్వరూప దిండిగాల రాజశేఖర్ వడ్లపల్లి శ్రీనివాస్ గంద్ర సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

## పర్యటనలతో విద్యార్థులకు విజ్ఞానం

**- డాక్టర్ ఇందిరా దేవి**

**సూర్య, హుజురాబాద్**




విద్యార్థులు పాఠ్య పుస్తకాలతోనే కాకుండా పర్యటన వల్ల కూడా విజ్ఞానం పొందవచ్చని, పర్యటనల ద్వారా సామాజిక అవగాహన పెరుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చరిత్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ సుమలత ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ విద్యార్థులు పర్యాటక ప్రాంతాల నిర్వహణ, శాంతిస్థాపన మార్గాలు, చరిత్రలో పర్యాటక క్షేత్రాల ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధిలో పర్యాటక రంగం పాత్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి మాట్లాడుతూ విద్యార్థులు తమ చుట్టుపక్కల ఉన్నటువంటి పర్యాటక ప్రాంతాలను గుర్తించి అధ్యయనం చేసి వాటిని బాహ్య ప్రపంచానికి సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ రేణుక, అధ్యాపకులు, డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ వకులాభరణం స్వరూప రాణి, డాక్టర్ నరేందర్, డాక్టర్ మహిపాల్ రెడ్డి, మంగమ్మ, స్వప్న, రమ, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులకు వైద్య ఆరోగ్య శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ పంచాయతీల కార్మికులకు శుక్రవారం వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, హెల్త్ కార్డులు ఇచ్చి, మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంపీడీవో సునీత, ఎంపీఓ సతీష్, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో కనకయ్య, డాక్టర్ మధు, డాక్టర్ జరీనా, పంచాయతీ కార్యదర్శి, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సబ్ కోర్టు ఇంచార్జీ పిపి గా రాజిరెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ (సబ్ కోర్టు) అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా గౌరు రాజి రెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కోర్టులో అడిషనల్ పిపి గా ఉన్న శరత్ ను పదోన్నతి పై కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. కరీంనగర్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పిపి గా ఉన్న రాజిరెడ్డి ని ఇక్కడ ఇంచార్జీ గా నియామకం జరిపారు. కరోనా సమయంలో రాజిరెడ్డి ఇంచార్జీ అడిషనల్ పీపీ గా ఇక్కడ ఏడాదిన్నర పాటు పనిచేశారు. కాగా రాజిరెడ్డి హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందినవాడు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్ కుటుంబానికి శుక్రవారం హుజురాబాద్ మండల పద్మశాలి అధ్యక్షులు సంగె సత్య నారాయణ 50 కిలోల బియ్యం, వంటనూనె ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, మంద బిక్షపతి, ఇప్పకాయాల సాగర్, నాయకులు కుడికాల సాయి, ఇప్పలపల్లి శ్రీనివాస్, వడ్డేపల్లి సాయి పాల్గొన్నారు.

## గీత కార్మికునికి జైపూర్ ఫుట్ అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన కోల రాజయ్య (65) అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తన కుడి కాలు కోల్పోయాడు. కాగా రాజయ్య ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆపరేషన్ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో భగవాన్ మహావీర్ ట్రస్ట్ సౌజన్యంతో అతనికి జైపూర్ ఫుట్ ను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమే విద్యా, వైద్యం, ఉపాధి అని, ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో మా సేవా కార్యక్రమాలు గత సంవత్సరం నుండి చేస్తున్నామని, నరహరి ఐఏఎస్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉండి కూడా జన్మభూమి పై సేవ చేయడం చాలా అభినందనీయమని అన్నారు.

## ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తొలినాళ్లలో సమైక్యవాది అయిన బాపూజీ, మొదట విశాలాంధ్రకు మద్దతు ప్రకటించినా ఆంధ్ర పాలకుల వివక్షను స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకుని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించిన మహోన్నత వ్యక్తి అని వారు అన్నారు. 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచిన వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుందని, తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారన్నారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేసిన వ్యక్తి అయన అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, కౌన్సిలర్లు రావికంటి రాజు, దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, పొనగంటి విజయలక్ష్మి మల్లయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆలయాలకు పాత దారిని పునరుద్దరించాలని ఎమ్మెల్యే కు వినతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని శంబు స్వామి ఆలయంతో పాటు అన్ని కులదేవతల ఆలయాలు, 4 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే పాత దారిని పునరుద్దరించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులు చీకట్ల లచ్చయ్య వినతి పత్రం సమర్పించారు.పట్టణంలోని సర్వే నం 1330 నుండి 1334 వరకు, 1432 నుండి 1434 వరకు పాత బండ బాట ఆక్రమణకు గురైందని దానిని సర్వే నిర్వహించి శివాలయానికి 35 ఫీట్ల దారిని పునరుద్దరించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో జిల్లా కలెక్టర్, అప్పటి ఎమ్మెల్యే, తహసీల్దార్, ప్రజా వణిలో సైతం అనేక సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు.వెంటనే స్పందించి ఆక్రమణదారుల పై చర్యలు తీసుకొని ప్రజలకు ఉపయోగపడే దారిని పునరుద్దరించే విదంగా చూడాలని విన్నవించారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 28 సెప్టెంబర్ 2024




# గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

## - ప్రజా భవన్ లో ప్రవాసి దివస్ ప్రారంభం -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గల్ఫ్ కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రవాసి ప్రజావాణి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ కౌంటర్ ప్రారంభం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మిక శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సెప్టెంబర్ 17న జీవోను తీసుకువచ్చారన్నారు.శుక్రవారం హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రవాసి



ప్రజావాణి లో భాగంగా గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ను బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చే ప్రారంభం చేసుకోవడం శుభ పరిణామన్నారు. ఈ పథకం కింద గల్ఫ్ లో ఏ కారణం చేత మరణించినా వారి కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. గల్ఫ్ కార్మికులకు ఏవైనా ఇబ్బంది ఎదురైతే వారి సమస్యల పరిష్కారం కోసం ఒక సలహా మండలి కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ గురుకులాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో గల్ఫ్ లో మృతి చెందిన కార్మికులకు లక్ష ఎక్స్గ్రేషియా ఇస్తే మళ్లీ రేవంత్ రెడ్డి హయాం లోనే గల్ఫ్ బాధితులకు సహాయాన్ని అందిస్తున్న విషయం గుర్తించాలన్నారు. ప్రవాసీ దివస్ ప్రారం భం సందర్భంగా గల్ఫ్ కార్మికుల పక్షాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, పీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత పాల్గొన్నారు.

### గాలిపల్లి స్కూల్ పూర్వ విద్యార్థులు

## కంప్యూటర్, ప్రింటర్‌లు వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1989-90 బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్,ప్రింటర్లను వితరణగా ఎం ఇ ఓ సి హెచ్ శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల పావని కి అందజేశారు.బద్ధం రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి,రాజిరెడ్డి, బాలగౌడ్,చేరాల సుధాకర్ రాములు,పర్శరాం, రెడ్డినారాయణ, తిరుపతి, శ్రీదేవి, కరుణ సత్యాదేవి, స్వరూపలు కలిసి రూ.50 వేల విలువగల కంప్యూటర్, ప్రింటర్లను వితరణగా అందజేశారు. వాటితో పాటు 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు.గతంలో ఈ పాఠశాలలో చదివిన పత్తికుంటపల్లే గ్రామానికి చెందిన సుధాకర్ స్వంత ఖర్చులు పెట్టి స్టేజి నిర్మించినట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో పాఠశాల,విద్యార్థుల సౌలభ్యం,అభివృద్ధికి కృషి చేసేందుకు సిద్ధంగా ఉండనున్నామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగన్నపేట గ్రామాభివృద్ధి నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామాభివృద్ధి కమిటీని నూతనంగా శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా సుద్దాల భూమయ్య ఉపాధ్యక్షుడిగా తంగళ్ళపల్లి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా అల్లెపు రమేష్ కోశాధికారిగా లింగం గాలయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని గ్రామంలో ఉన్న సమస్యలు అందరి సహకారంతో పరిష్కరించుకుందామని అన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలునిర్వహించరు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డిల, డైరెక్టర్లు ఎండి బాబు, నేరేటి ప్రదీప్, గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్, రోమాల అజయ్, గంగిపల్లి లచ్చయ్య, బాలగోని వెంకటేష్, జక్కని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామం చేరిన గల్ఫ్ కార్మికుని మృతదేహం

**సూర్య, బోయినపల్లి**



బతుకు తెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లిన దాసరి బాబు గుండెపోటుతో మృతి చెందగా మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన దాసరి బాబు 45 జీవనోపాధి కోసం గత 12 ఏళ్లుగా ఒమన్ మస్కట్ దేశంలో పనిచేస్తున్నారు అక్కడి బల్దియాలో కొన్ని సంవత్సరాలు డ్రైవర్‌గా పనిచేసి ఈ మధ్యకాలంలో ఓ హరిబాబు దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తుండగా ఈనెల 17న గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మృతదేహంపై బోరున విల పించారు. మృతుడు ఎన్ఆర్ఐ పాలసీ కోసం వేయి కిలోమీటర్ల పాదయాత్ర చేసినట్లు గల్ఫ్ కార్మికులు తెలిపారు. చివరిసారి దాసరి బాబు మృతదే హాన్ని చూడడానికి గ్రామస్తులుతో పాటు ఆయా జిల్లాల గల్ఫ్ కార్మికులు హాజరై నివాళులు అర్పించారు. మృతునికి భార్య భాగ్యమ్మ కూతుర్లు అర్చన ఆకాంక్ష ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు

**సూర్య, వేములవాడ**




వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ ఆర్.శేఖర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి వి. అంజయ్య, అధ్యాపకులు మహేందర్,జయ భరత్ రెడ్డి, గోపి, మహేందర్ రెడ్డి,సంతోష్, దేవయ్య, అశోక్, శ్రీనివాసరావు, మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అ కుటుంబానికి హాస్టల్ లో ఉండి చదివిన పూర్వపు స్నేహపు విద్యార్థులు కడగండ్ల తిరుపతి (న్యాయవాది), నవాబ్, బోలుమాల ఆంజనేయులు, పైసా మోజెస్ లు కలిసి రూ. 15 వేల నగదును శుక్రవారం అందజేశారు.శంకర్ పెద్ద కూతురు నడవలేని పరిస్థితి లో వుందని దాతల సహాయ సహకారాలతో వైద్యం చేపించే బాధ్యత తీసుకుంటామని భరోసా నిచ్చారు. వారితో పాటు ఎరవెల్లి శ్రీనివాస్,పులువురు యువకులున్నారు.

## హాఫ్ మారథాన్‌ను విజయవంతం చేయాలి

**- ఎస్ఐ అశోక్**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం బడితండా గ్రామంలో నిర్వహించనున్న హాఫ్ మారథాన్‌లో యువత, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్టేషన్ లో నాయకులతో కలిసి హాఫ్ మారథాన్ పోస్టర్ ను ఎస్ఐ అశోక్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బడితండా గ్రామంలో అక్టోబర్ 10వ తేదిన హాఫ్ మారాథాన్ లో భాగంగా 100 మీటర్స్, 1000 మీటర్స్, 3కే, 5కే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా మంచి ఆరోగ్యం, మంచి జీవితం, డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండలంలోని యువత, ప్రజలు పాల్గొని హాఫ్ మారాథాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు చెలుకల తిరుపతి, నిర్వహకులు మహేంధర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలో దూస జనార్దన్ ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తులు కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు పద్మశాలి కులస్తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిళ్ళ రమేష్,కోశాధికారి శ్రీపతి రవీందర్,ప్రధాన కార్యదర్శి రవీందర్,డైరెక్టర్లు శ్రీపతి జనార్దన్,బిళ్ళ వెంకటస్వామి,బీమనాతుని శ్రీనివాస్,వాసల శ్రీనివాస్,పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు బిళ్ళ మల్లేశం,ప్రధాన కార్యదర్శి మ్యాన కరుణాకర్,బీమనాతుని రాం చందర్,బిళ్ళ కమలాకర్,సిరిపురం పవన్,అడేపు శ్రీనివాస్, దూస కిషోర్ తదితరులు ఉన్నారు

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను విద్యార్థులు శుక్రవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మండల కేంద్రంలోని శుభం గార్డెన్ లో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. పట్టుదలతో చదివి విద్యార్థులు కళాశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వారు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపిపి జన్మదిన వేడుకలు

**సూర్య.ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు వుట్కూరి వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ఘనంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా మహిళ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ,బైపాస్ అడ్డ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎం సి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి గుడిసే అయిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తా

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నపు రకాల వడ్లకు 500 బోనస్ ప్రకటిస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ భూసార పరీక్షలు నిర్వహించి వాటికి అనుగుణంగా వంగడాలను అందించాలని పేర్కొన్నారు. వడ్ల కొనుగోలు సమయాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తుందని, సహకార సంఘాలు వాణిజ్య బ్యాంకులకు దీటుగా వాటితో పోటీపడుతూ రుణాలు మంజూరు చేస్తుందని రైతులకు పైచేయు ఉండడానికి సహకార సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులు పండించిన పంటలను




సగర్వంగా అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించారని పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడేలా జలయజ్ఞంతో సాగునీరు అందించారని తెలిపారు. మన ప్రాంతంలో ఆనాడు 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భూమి పూజ చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరిత గతిన పూర్తి చేసే ప్రాజెక్టుల్లో కలికోట సూరమ్మ ప్రాజెక్టు చేర్చి మొన్నటి బడ్జెట్లో 325 కోట్లు నిధులు కేటాయించాలని తెలిపారు. దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేసామన్నారు. మీ ఆశీస్సులతో అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 31 వేల కోట్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదింప చేసుకొని జూలై 15 న రుణమాఫీ జీవో తీసుకువచ్చామని, జూలై 18వ తేదీన 0 నుంచి 1 లక్ష వరకు ఉన్న రైతులకు, జూలై 30న లక్ష యాభై వేల వరకు, ఆగస్టు 15న 2 లక్షల వరకు మీరు ఎన్నుకున్న ఉన్న ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ అర్హులైన రైతులకు మా ప్రభుత్వ అండగా ఉంటుందని, 10 సంవత్సరాల బిజెపి బిఆర్ఎస్ పరిపాలనలో రేషన్ కార్డులో ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు. వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. మొన్నటి బడ్జెట్లో రాజన్న ఆలయానికి 50 కోట్లు కేటాయించిందని, పట్టణంలో రోడ్డు వెడల్పు, బ్రిడ్జ్ ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి కుడి చెరువులో మూల వాగులో మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# ట్రస్మా మద్దతు ముస్తాక్ అలీకేనా?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2025 సంవత్సరానికి జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పర్వానికి ఇప్పటి నుంచే రంగం సిద్ధం అవుతోంది. దానికి అనుగుణంగా పోటీలో ఉన్న అభ్యర్థులంతా సన్నద్ధం అవుతున్నారు. ఇందులో ట్రస్మా పాత్ర అత్యంత కీలకమైనది. కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల నియోజకవర్గం నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉన్న లక్ష్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ముస్తాక్ అలీ ఖాన్ 2019 నుండి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రస్మాలో తన ప్రయాణం మొదలు నుంచి నేటి వరకు సంఘం తరపున ఎన్నో అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని తన అనుభవాన్ని పెంచుకుంటూనే తోటి సభ్యులకు కూడా సహాయ సహకారాలు అందిస్తూ



విద్యారంగాన్ని చైతన్యం చేస్తూనే ఉన్నాడు. ప్రైవేటు రంగంలోని ఉపాధ్యాయులందరికీ తరచుగా బోధన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యారంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తున్నారు. ట్రస్మా తరపున చైతన్యంగా ఉన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాక్ అలీని చెప్పవచ్చు. ఈ తరుణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాక్ అలీ ట్రస్మా అధ్యక్షుడు సాదుల మధుసూదన్ ని ప్రత్యేకంగా కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సలహాలు సూచనలు తీసుకోవడంతో పాటుగా, మద్దతును కూడా కోరారు. దీంతో ట్రస్మా మద్దతు ముస్తాక్ అలీకేనా అన్న అంశం చర్చనీయాంశంగా మారింది.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐ .డి. ఓ.సి. లో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ మరియు అధికారులు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు బడుగు, బలహీన వర్గాల కోసం బాపూజీ చేసిన కృషి మరువలేనిదని.. మనమంతా వారు చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పద్మశాలీల సంక్షేమానికి కృషి

### - కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎంను కలుస్తా - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

### - సుల్తానాబాద్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**

స్వాతంత్ర సమరయోధుడు, తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సుల్తానాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పూసాల రోడ్డులో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో పద్మశాలీల జనాభా ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండి, భవనాల కోసం భూములు కలిగి ఉన్న సంఘాలకు సామాజిక భవనాలు నిర్మించడానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మొదటగా రాజీనామాలు చేశామని బిఆర్ ఆర్ఎస్ అధినేత కెసిఆర్ అబద్దాలు ప్రచారం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. పద్మశా లీల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్య మంత్రిని కలిసి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా



ప్రధాన కార్యదర్శి బల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, జిల్లా ముఖ్య సలహాదారుడు చీకట్ల మొండయ్య,జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మేరుగు యాదగిరి, మండల సంఘం అధ్యక్షుడు గుండ మురళి, సీనియర్ జర్నలిస్టు సామల హరికృష్ణ, పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్రప్రసాద్, తుమ్మ రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు అంబదాసు, కామని వెంకటరమణ, ఎలిగేటి రమేష్, గాదాసు రవి, పెగడ పరశురాములు, కొండ సత్తయ్య, దూడం ఆంజనేయులు, దూడం లింగమూర్తి, సామల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళతప్పిన ఐలాండ్....

నాడు

గత సంవత్సరం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1.2 కోట్లతో కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో ఏర్పాటు చేసిన ఐలాండ్ లో ఇందిరా గాంధీ విగ్రహానికి చుట్టూ ఆకర్షనీయమైన లైటింగ్, వాటర్ ఫౌంటెన్ నేడు కళతప్పి బోసిపోతుంది. అధికారుల నిర్వహణ లోపంతో జంక్షన్ లో సందర్శకులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేసిన ఐలాండ్ లో పిచ్చి మొక్కలు పెరగడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా కనిపిస్తుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఐలాండ్ లో వెంటనే లైటింగ్, వాటర్ ఫౌంటెంట్ కు మరమ్మతులు చేపించి సుందరీకరంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.



- రంజిత్ సూర్య ఫోటోగ్రాఫర్,కరీంనగర్

నేడు



# ఎస్ఆర్ఆర్ లో అలరించిన 'బిజ్ అభియాన్' ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని సమయ పాలన పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా పట్టుదల సానుకూల దృక్పథంతో ప్రయత్నించి డిగ్రీ విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకోవాలని శాతవాహన యూనివర్సిటీ కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. హరి కాంత్ హితవు పలికారు. స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలోని కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం విద్యార్థులు 'బిజ్ అభియాన్' పేరుతో ఏర్పాటు చేసిన స్వాగత వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యంసాని సత్యనారాయణ అధ్యక్షతన డాక్టర్ హరికాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ కామర్స్ మరియు బీబీఏ విద్యార్థులకు అపారమైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటికి తగిన పరిజ్ఞానం మరియు స్కిల్స్ పెంపొందించుకొని ఉన్నత స్థాయిలో




స్థిరపడాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇయాంసాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించే ఉద్దేశంతో ఇటీవల బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ కోర్సులను రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవలే ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని వాటిలో పరిజ్ఞానం మరియు స్కిల్ ను పెంపొందించుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగం ఉపాధి కోసమే కాకుండా నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించేటువంటి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి తమ వంతు కృషి చేయడం ద్వారా అభివృద్ధికి దోహదం చేయాలని వారు హితవు పలికారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నృత్యాలు పాటలు స్కిట్స్ ర్యాంపు వాకులతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి నితిన్ కామర్స్ విభాగాధిపతి టి రాజయ్య అటనామ సమన్వయకర్త డాక్టర్ వంగల శ్రీనివాస్ స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ బి చంద్రశేఖర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసులు ఎం అంజనేయులు అధ్యాపకులు హర్ జ్యోత్ కౌర్, రామ కృష్ణ, డాక్టర్ అర్జున్, డాక్టర్ బి నరేష్, ఎం శిరీష అరవింద్, నర్మద, ఐలయ్య, మల్లేశం, పూర్ణచందర్, విద్య, అభిలాష్, రాజు, నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ధరణి, మీసేవ,కళ్యాణ లక్ష్మి తదితర సమస్యలు, అంశాలపై తాహసిల్దార్ వకీల్, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్‌లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎండి వకీల్, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, రాజేందర్, ఎండి అజీమ్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలో పాల్గొన్న జిల్లా పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవసంఘం అధ్యక్షులు బందారి రాజమల్లు ప్రధాన కార్యదర్శి బుర్ర దామోదర్ కోశాధికారి అన్నల్దా శ్రీనివాస్ పోపా వడ్డేపల్లి దినేష్ యువజన సంఘం అధ్యక్షులు మాటేటి సతీష్ ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు 8వ కాలనీ పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి ప్రధాన కార్యదర్శి సాంబరి రాజేష్ గౌరవాధ్యక్షులు గుండెటి ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూర్మ శ్రీనివాస్.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో వెన్నంపల్లి విద్యార్థుల ప్రతిభ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పెద్దపెల్లి జోనల్ స్థాయి క్రీడల్లో వెన్నంపల్లి విద్యార్థుల ప్రతిభ ప్రతిభ కనబరిచారు.అండర్ 14 గర్ల్స్ ఖో ఖోలో ఏ. తన్మశ్రీ,అండర్ 17 బాయ్స్ ఖో ఖోలో టి. అజయ్,అండర్ 14 కబడ్డీలో బాయ్స్ ఎం. జీవన్, అండర్ 17 కబడ్డీలో బాయ్స్ కే.చరణ్, అండర్ 14 గర్ల్స్ కబడ్డీలో ఏ.సాజిత, కే.ప్రణవి, జి.గంగాభవాని, అండర్ 17 గర్ల్స్ కబడ్డీలో డి. సల్మా,అథ్లెటిక్స్ విభాగంలో 400 మీటర్ U14 బాయ్స్‌లో బి. రామ్ చరణ్, 200 మీటర్ U14 జి. రిషిత్,Disc throw U-14 నవ హర్షిత్, 100 మీటర్స్ U17 కే. చరణ్, 200 మీటర్స్ U 14 గర్ల్స్‌లో కే.ప్రణవిలు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ ఎస్ మల్లేష్ తెలిపారు.ఆటలలో పాల్గొన్న విద్యార్థులందరిని, పి ఈ టి దుర్గా ప్రసాద్‌లను ఎంఈఓ ఎస్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామంలో పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టపల్లి కనకయ్య,కార్యదర్శి పుట్ట శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వెంగళ కనకయ్య, వేముల రమేష్, మిట్టపల్లి రాజేశం,వేముల సురేష్, వెంగల రాజేష్,నాగుల మల్లేష్, కొండబత్తుల ఆంజనేయులు, పెండం భిక్షపతి, పర్శ ఆనంద్,మేకల జంపయ్య,కల్వల తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

## చేయూత మిత్ర ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య ఎల్లారెడ్డిపేట**



చేయూత మిత్ర ఫౌండేషన్ నూతన కార్యవర్గాన్ని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం ఎన్నుకున్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడిగా కుంభాల సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కదిరే రవి, ప్రధాన కార్యదర్శిగా దూస శ్రీనివాస్, కోశాధికారిగా మదాసు నాగరాజు, కార్యదర్శిగా బంధరావు లక్ష్మా రెడ్డి, ముఖ్యసలహాదారులుగా బాధ గోపి, బొల్లం శ్రీనివాస్,ఒగ్గు బాలరాజు యాదవ్,గంప శంకర్, నేవూరి సంతోష్ రెడ్డి, వద్నాల ఆంజనేయులుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## రెండు ఊర్ల రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండ లం కేశవపట్నం గ్రామ ప్రజలు, పాప య్య పల్లె గ్రామస్తులు, రెండు ఊర్ల కోసం కేశవపట్నం నుంచి పాపయ్య పల్లె గ్రామం వరకు డాంబర్ రోడ్డు, కాల్వ వద్ద బ్రిడ్జ్ నిర్మాణం కావాలంటు శుక్రవారం నాడు తిమ్మాపూర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రోడ్డు నిర్మాణం నిర్మాణం చేయిస్తానని మాట్లాడినట్లు గ్రామస్తులు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బందారి తిరుపతి,కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొలుగూరి సదానందం, యువజన కాంగ్రెస్ కార్యదర్శి గుడిశాల ప్రవీణ్ పాపయ్య పల్లె గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా ఉపాధ్యక్షురాలుగా పావని

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా ఉపాధ్యక్షురాలుగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన చౌదారపు పావనిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికల ప్రచారం ప్రారంభం

**సూర్య వేములవాడ**



పట్టణంలో ఆర్యవైశ్య నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పట్టణ అధ్యక్షునిగా ఎర్ర శ్రీనివాస్ పోటీ చేస్తుండగా,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా తాటికొండ పవన్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా తాటికొండ పవన్, పట్టణ అధ్యక్షునిగా ఎర్ర శ్రీనివాస్ తమను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. అక్టోబర్ 6న నామినేషన్ల ప్రక్రియ ఉండగా,అక్టోబర్ 13వ తేదీన ఎన్నికలు జరగన న్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల కూలీ రేట్లు పెంచాలి

**సూర్య హుజురాబాద్**




చేనేత సంఘాలలో పనిచేసే చేనేత కార్మికుల కూలిరేట్లను పెంచాలని, హెల్త్ కార్డులు, ఎక్స్ గ్రేషియా క్లైములు ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి విక్రయ సంఘం 82వ మహాసభలో పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని చేనేత సంఘం ఆవరణలో మహాసభ జరిగింది. ఈ మహాసభలో టీపీసీసీఓడిఎన్ఓ వి. జనార్ధన్, డీవో సంతోష్ కుమార్, అజార్ వహాబ్, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ శ్యాం సుందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రాజయ్య, చేనేత సంఘ అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, గుండేటి మహాదేవ్, మంచికట్ల వెంకటయ్య, సత్యనారాయణ, ప్రభాకర్, సుమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం వస్త్ర నిలువలు ఖరీదు చేయకపోవడం వల్ల ఇబ్బంది జరిగేదని, కానీ ఇటీవల వాటిని ఖరీదు చేయడం వల్ల ప్రయోజనం సంఘం పొందిందని అన్నారు. ప్రతి ఏడాది సంఘం కె.ఎల్.బి అవార్డుకై ప్రయత్నిస్తుందని అన్నారు. సభ్యులందరికి సహకారంతో సంఘ అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సహాయ సంచాలకులు విద్యాసాగర్ మాట్లాడుతూ సభ్యుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ముందుండి జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తామని అన్నారు. కాగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని సంఘ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులపై అవగాహన సదస్సు

**సూర్య ముస్తాబాద్**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఎప్పటి కప్పుడు పోక్సో కేసులపై అన్ని గ్రామాల పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.శుక్రవారం బంధనకల్,వెంకట్రావుపల్లె గ్రామలలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల ఎస్సై పోక్సో కేసులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## అనాథలైన చిన్నారులకు జర్నలిస్టుల చిరు సహాయం

**సూర్య-మానకొండూర్**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన కొండ్ర ప్రహర్ష (24) ఇటీవల మృతి చెందగా వార్త సేకరణలో భాగంగా వారి ఇంటికి వెళ్లిన పలువురు జర్నలిస్టులు అనాదలైన చిన్న పిల్లలను చూసి చలించారు. తమ వంతు సహాయంగా పిల్లలకు ఏదైనా తోచిన సహాయం అందించాలని ఆలోచన చేసి మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకుని ఆత్మహత్యలు చేసుకొని ఇలా పిల్లలను అనాథలుగా చేయవద్దన్నారు. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో పిల్లలు శ్రేయస్సు కోరి దాతలు ఎవరైనా పెద్ద మనసుతో ముందుకొచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మహ్మద్ రహీమొద్దీన్, కొంపెల్లి సతీష్,లంక స్వామి, కోరేపు అనిల్,సిరిసిల్ల అనిల్, కొమ్మెర రాజిరెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సూర్య ముస్తాబాద్**



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గూడెం గ్రామములో బీజేపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు చిటినేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ జిల్లాలో వేగవంతం చేయాలని,జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమములో బీజేపీ మండల అధ్యక్షులు అంజా గౌడ్, రమేష్ రెడ్డి,చిటినేని శ్రీనివాస్ రావు, దేవానందం, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీతోనే తెలంగాణ కల సాకారం మయింది

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో గాను కృషి చేసిన మహా గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు.శుక్రవారం రోజున జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులను వేధిస్తున్న గ్రీన్ నీడిల్ గార్మెంట్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



గార్మెంట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బి.వై.నగర్ లోని కామ్రేడ్ అమృత లాల్ శుక్లా కార్మిక భవన్,సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ సిరిసిల్లలో మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా గత ప్రభుత్వం పెద్దూరు శివారులో ఏర్పాటు చేసిన అప్పెరల్ పార్కులో గోకుల్ దాస్ ఇమేజెస్ వారి గ్రీన్ నీడిల్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా కార్మికులపై యాజమాన్య సిబ్బంది అధిక పని భారం మోపుతూ అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని, కంపెనీలో చాలా రోజులుగా పనిచేస్తున్న కార్మికులను వివిధ కారణాలతో పని నుండి తొలగిస్తు మానసిక వేదనకు గురి చేస్తున్నారని, తొలగించిన కార్మికుల రిజైన్ లెటర్లను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పనిష్మెంట్ పేరుతో అదనపు గంటలు, సెలవు దినాలలో పని చేయించుకుంటూ ఓటి కట్టించ కుండా ప్రశ్నించిన కార్మికులను పనుల నుండి తొలగిస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వం ఉపాధి కల్పనలో భాగంగా దాదాపు 10 వేల మంది మహిళలకు నెలకు 10,వేల వేతనాలు వచ్చే విధంగా పెద్దూరు శివారులో దాదాపు 60 ఎకరాల స్థలాన్ని కేటాయించి అప్పెరల్ పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇక్కడ స్థానిక మహిళలకు ఉపాధి కొరకు కంపెనీలు స్థాపించే యజమాన్యాలకు స్థలాన్ని కేటాయించి షెడ్డు,ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని గత మూడు సంవత్సరాల క్రితం గోకుల్ దాస్ ఇమేజెస్ వారి గ్రీన్ నీడిల్ గార్మెంట్ కంపెనీని ప్రారంభించి ఈ కంపెనీలో దాదాపు 500 మంది పనిచేస్తున్న కార్మికులకు సంబంధించిన కార్మిక, చట్టాల హక్కులను పకడ్బందీగా అమలు అవుతున్నాయో లేదో సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకొని, కార్మికులకు హక్కులను అమలు పరచి కార్మికుల ఇబ్బందులను తొలగించాలని లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్,గార్మెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బత్తుల రమేష్,కార్యదర్శి జిందం కమలాకర్,సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణల అక్రమాలపై విచారణ చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




నిజంగా రేవంత్ రెడ్డి మొగోడు అయితే ఇచ్చిన 420 హామీలను అమలు చేయమని చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ నేతలు సవాల్ విచారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణాధ్యక్షుడు జిల్లా చక్రపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి గూడూరు ప్రవీణ్ లు మీడియాతో మాట్లాడారు ప్రతిపక్షంలో ఉన్నాం కనుక ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు ప్రభుత్వానికి తెలిసే విధంగా మాట్లాడుతున్నామని అన్నారు. దీన్ని కూడా రాజకీయం చేసి అధికార పార్టీ నాయకులు కూడా ప్రెస్ మీట్‌లు పెట్టడం సరికాదన్నారు.సిరిసిల్లలో రేషన్ దుకాణంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి మొగోడు అయితే 420 హామీలను అమలు చేసేలా ఒత్తిడి తేవాలని ఆది శ్రీనివాస్ కు హితవు పలికారు.నాలుగు సార్లు ఓడిపోయి అయ్యో పాపం శీనన్న అని ఓట్లేసి గెలిపించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలి తప్ప దేశ ఐకాన్ కేటీఆర్ విమర్శించే స్థాయి నీది కాదన్నారు. సిరిసిల్ల వేములవాడ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మిగిలిపోయిన అభివృద్ధి చేసి చూపించాలని బిఆర్ఎస్ నేతలు ఆది శ్రీనివాస్‌కు డిమాండ్ చేశారు.

## బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత నిబద్ధత కలిగిన రాజకీయవేత్త తెలంగాణ విముక్తికి అహర్నిశలు కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని గంగారం గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుడ్ల సంపత్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు గుడ్ల సంపత్ ఆధ్వర్యంలో ఆచార్య కుండా లక్ష్మణ్ బాపూజీ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్ల సంపత్ ,భీమని వెంకట్రాజం, బైరి రవీందర్, గుడ్ల శ్రీనివాస్, సింగం సదానందం, రేకుల రఘు, అంబాల రాజేందర్,జంగిలి రాజేష్ ,తాళ్ల పెల్లి శ్రీనివాస్,యాట రాజయ్య,నంబేశం, రామ్మూర్తి, వెంకన్న, రవి,రాజయ్య, శంకర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శనీయం లక్ష్మణ్ బాపూజీ సేవలు

**సూర్య,రాయికల్**



తెలంగాణ సామాజిక సేవకులు సంఘ సంస్కర్త కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు అందరికీ ఆదర్శనీయమని తహసిల్దార్ ఏం.ఏ. ఖయ్యూం,ఎంపీడీవో బింగి చిరంజీవి అన్నారు. స్థానిక తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయములలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ జే.గణేష్, ఎంపీఓ సుష్మ, రెవెన్యూ సీనియర్ సహాయకులు బి.రమేష్,మండల గిర్దావర్లు దేవదాస్,పద్మయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదీ ప్రాంతంలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గంగానగర్ సమీపంలోని గోదావరి నది పరివాహ ప్రాంతంలో అధికారులు, సిబ్బంది స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి 30వ తేదీ వరకు శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించడం, సరియైన పద్ధతులలో రికార్డులను బద్రపరచడం, క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 వ తేది వరకు గుర్తించబడిన టార్గెట్లను పూర్తి చేయడం జరుగుతుంది. పవిత్ర గోదావరి నదికి పుణ్యస్నాల నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నది పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా-1 ఎస్ఓటు జిఎం రామ్మోహన్, ఏఐటియుసి ప్రతినిధి రంగు శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏజీఎం(ఐఇడి) ఆంజనేయులు, సర్వే అధికారి ప్రభాకర్, సీనియర్ పిఒ హనుమంత రావు, అశోక్ రావు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో లభిస్తున్న సేవలను వినియోగించుకోవాలి

**సూర్య-కథలాపూర్**



అంగన్వాడీ కేంద్రాలలో లభిస్తున్న సేవలను పిల్లల తల్లులకు ఐ సీ డీ ఎస్ సూపర్ వైజర్ హైమాది అజీజ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో పోషణ మాస కార్యక్రమాన్ని మండల అధికారులు తహశీల్దార్ వినోద్ కుమార్, ఎంపిడిఓ శంకర్, వైద్యురాలు సిందుజ, ఎపిఎం నరహరి ఆద్వర్యంలో గర్భిణులకు శ్రీమాంతం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ బరువు ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాలలోనే లభిస్తుందని ప్రతీ తల్లిదండ్రులు పిల్లలను తప్పకుండా పంపించాలని అన్నారు. పోషణతో పాటు ఉచిత విద్య కేంద్రాలలోనే లభిస్తుందని,ఈ సేవలను తల్లులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ కిరణ్, విజయ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య వెల్గటూర్**



స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ మేరుగు మురలీ గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మాజీ ఎంపిటిసి అనుమాల మంజుల, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,గంద్ర శ్రీకాంత్ రావు, మెరుగు నరేష్,బందెల ఉదయ్, మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి, వెంకటేష్,అజయ్, సంతోష్ పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రం నుండి ఇంద్రనగర్‌కు వెళ్లే కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జ్ కూలిపోయి ప్రమాదకరంగా మారినందున తక్షణమే బ్రిడ్జ్ నిర్మాణం పనులు ప్రారంభించి పూర్తి చేయాలనీ మాజీ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. బీర్పూర్ మండలం నాయకులు, రైతులతో కలిసి బ్రిడ్జ్ ను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ బీర్పూర్ బ్రిడ్జ పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఎటువంటి ప్రమాదం జరగక ముందే త్వరితగతిన నూతన బ్రిడ్జ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ప్రజా రవాణకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసేందుకు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు.కేడిసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాం చందర్ రావు, మాజీ ఎంపిపి కోల్ముల రమణతో పాటు స్థానిక నాయకులు, రైతులు ఉన్నారు.

## ఫీజ్ రీయాంబ్రస్‌మెంట్ చెక్ అందజేసిన జి.యం.

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3లో ఇపి ఆపరేటర్‌గా పని చేస్తున్న ముదాం సత్యనారాయణ కుమారుడు రాహుల్‌కు సంభందించి సింగరేణి యాజమాన్యం మంజూరు చేసిన టూషన్ ఫీజ్ రీయాంబ్రస్‌మెంట్ 3 లక్షల 35 వేల రూపాయల చెక్‌ను ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ గారు అందజేశారు.ఏంబిఏ ఐఐఎం ఇండోర్ లో సీటు సాధించిన చి.రాహుల్ ఉన్నత చదువుల కోసం 20 లక్షల రూపాయలు మంజూరు కాగా టూషన్ ఫీజ్ రీయాంబ్రస్ మెంట్ నాలుగో విడతగా 3 లక్షల 35 వేల రూపాయల చెక్ ను అందించడం జరిగింది. ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం వైద్య, విద్య కోసం ఎంతైనా ఖర్చు చేస్తుందని, ఉన్నత చదవులు చదివి కంపనీకి, తల్లిదండ్రులుగా మీకు మంచి పేరు తీసుకురావాలనీ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఉన్నారు.

## కుక్కలు కోతుల బెడద- జాగ్రత్తలపై అవగాహన

**సైదాపూర్ సూర్య**




ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగిపోయిన కుక్కలు కోతుల బెడదకు సంబంధించి సైదాపూర్ మండలంలోని ఉపాధ్యాయులకు ప్రతి హై స్కూల్ నుండి అయిదుగురు విద్యార్థులకు సైదాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణ, చట్టాలు కుక్కలు మరియు కోతుల దాడి నివారణ, జంతువుల పట్ల ప్రేమ, భయం నివారణ, చికిత్స సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు.ఈ మధ్యకాలంలో చిన్న పిల్లలు వృద్ధులు ఎక్కువగా కుక్కలు మరియు కోతుల బెడదకు గురవుతున్నారని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వక్తలు సూచించారు.కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ స్పెషల్ ఆఫీసర్ సౌమ్య గారు, వెటర్నరీ డాక్టర్ డాక్టర్ విజయేందర్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, సెక్టోరల్ అధికారులు అశోక్ రెడ్డి ఆంజనేయులు ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని బూజునూర్ గ్రామంలో నాగపురి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని భర్త వెంకటేష్ పరామర్శించారు. తెరాస పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం శాసన సభ్యుల సూచన మేరకు రూ.5000లను వారి కుటుంబ సభ్యులైన నాగపురి మల్లయ్య, శ్రీనివాస్, సురేష్ లకు అందించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఎగ్గడీ జగన్ మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య, బూర్గుల ఐలయ్య, చంద్రయ్య, సరోజన, శ్రీమతి, కిరణ్, కుమార్, ఓదెలు, అనిల్, రఘు, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించిన సూడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వాతంత్ర సమరయోధుడు తొలి దశ మలి దశ తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా బాపూజీ విగ్రహనికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినారు.

# ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు

## - కే కే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



తాను సిరిసిల్ల నియోజకవర్గంలో నాలుగు సార్లు ఓడిపోయిన ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నానని నన్ను చూసైనా బుద్ధి తెచ్చుకొని కేటీఆర్ ప్రజల్లోకి వెళ్లి తిరగాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హితవు పలికారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేఖల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజు కేటీఆర్ మాట్లాడిన తీరును తప్పుపడుతూ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదని అన్నారు. కెసిఆర్ తన ఇంటి నుండి డబ్బులు తీసుకువచ్చి సిరిసిల్ల నేత కార్మికులకు పంచలేదని ఇంటింటా తిరిగి డబ్బు కూడా పెట్టి అప్పుజెప్పినట్లు మహేందర్ రెడ్డి గుర్తుచేస్తారు. టిఆర్ఎస్ ప్రభుత్వం జరిగిన నేతన్నాల ఆత్మహత్యలు దాచిన ఘనత కేటీఆర్కే దక్కింది. రేవంత్ రెడ్డి గురించి మాట్లాడి నైతిక అర్హత కేటీఆర్ కి లేదని తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కొడుకుగా నీవు అధికారంలోకి వచ్చావే తప్ప మరొకటి కాదు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడు కోట్ల లక్షల అప్పుల్లోకి నెట్టిన ఘనత కేసిఆర్‌కి దక్కిందని, కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. ప్రజల సొమ్మును అప్పనంగా ఖర్చు పెట్టిన ఘనత వారికి దక్కిందని అన్నారు. సిరిసిల్లలో నేతన్నాలను అడ్డుపెట్టుకొని కమిషన్ దండుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందన్నారు. అధికారులకు చట్టపరంగా వ్యవహరిస్తుంటే వాళ్లను బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. గతంలో రేషన్ షాపులను పొదుపు సంఘాల పేరిట టిఆర్ఎస్ నాయకులకు అప్పుచెప్పారని, రేవంత్ రెడ్డి మొగోడు కాబట్టి కేటీఆర్‌ను కేసీఆర్ ఓడగొట్టి ఇంటికి పరిమితం చేశాడని అన్నారు. నాలుగు సార్లు ఓడిపోయిన నన్ను చూసి బుద్ధి తెచ్చుకొని ప్రజల్లో ఉండాలని కేటీఆర్‌కు హితవు పలికారు. సిరిసిల్లకు రావాల్సిన మెగా టెక్స్టైల్ పార్కు వరంగల్‌కు ఎందుకు తరలి పోయిందో సమాధానం చెప్పాలని కేకే మహేందర్రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు, ముస్తఫా, గౌతం, యేళ్ళ లక్ష్మీనారాయణ, వైద్య శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో కట్టా రాజయ్య ఫంక్షన్ హాల్ నందు జిల్లా మహిళలు పిల్లలు వికలాంగులు, వయోవృద్ధుల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చిన్నారులతో సరదాగా గడిపారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసన చేసి గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించారు.

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ సునీల్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ కాల్వ సునీల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గతంలో ఆయన అసోసియేషన్‌కు ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు. ఈయన అనేక జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. సీనియర్ జాతీయ స్థాయిలో తెలంగాణ అసోసియేషన్ తరపున పాల్గొన్నారు. అంతేకాకుండా అండర్-14,17,19 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కబడ్డీ టీంకు కెప్టెన్‌గా, కాకతీయ యూనివర్సిటీ టీంకు కూడా కెప్టెన్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఈయన హన్మకొండ వాగ్దేవి బీపీఈడి కళాశాలలో పిడిగా పని చేస్తున్నారు. సునీల్ ఎంపిక పట్ల పలువురు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం

**- చైర్ పర్సన్ గందె రాధిక**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధి లోని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మున్సిపల్ పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 24 అంశాలు ప్రతిపాదించగా అన్నింటిని సభ్యులు ఆమోదిం చారు. వాటిలో 1,06,80,000 రూపాయలతో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 2 ట్రాక్టర్లు, (9) స్వచ్ఛ ఆటోలు కొనుగోలు చేయుటకు, 21,00,000 లక్షల రూపాయలతో దసరా, బతుకమ్మ పండుగలు ఘనంగా నిర్వహించుట కు, 46,800 రూపాయలతో మంచినీటి సరఫరా నిర్వహణకు మోటార్లు రిపేర్ కోసం, 68,400 రూపాయలతో కార్యాలయం నందు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయుటకు, 2,25,128 రూపాయలతో బోర్నపల్లి వెటర్నరీ ఆసుపత్రి నుండి క్రీడా ప్రాంగణము వద్ద గల నల్లాల బావి వద్దకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మార్చుటకు ఖర్చు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య, వార్డు సభ్యులు, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టిపిఓ బషీర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జి. సంధ్యారాణి, ఇంచార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం సేవలను రైతులు వినియోగించుకోవాలి

**సూర్య,రాయికల్**




ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ భూపతిపూర్ యందు సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశం సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి ఆధ్వర్యం లో జరుగగా, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘ పరిధిలో 100%రుణాలు రికవరి చేయాలని, రైతు పంట రుణ మాఫీలో 216మంది రైతులకు సంబంధించిన 1,55,29,940 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. కొందరు రైతులు దీర్ఘ కాలిక రుణాలు చెల్లించక పోవడంతో 100%రికవరికి దూరం అవుతుందని, అందరు రైతులు రుణాల పై వడ్డీ చెల్లించి, రినీవల్ చేసుకోవాలని ఆయన అన్నారు. సహకార సంఘం వార్షిక నివేదిక 2023-2024 కార్యదర్శి ఎల్లాల చంద్రశేఖర్ సమర్పించారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ నాగుల. మల్లయ్య, డైరెక్టర్లు నేతుల లక్ష్మి నారాయణ, కొమ్ము గంగరాజం, కొసరి మహేష్, నిమ్మల భారతి శేఖర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మార్కండేయ, కార్యదర్శి చంద్రశేఖర్, సహకార సంఘ సిబ్బంది రాజేష్, రంజిత్, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## శంకరపట్నం నయాబ్ తాసిల్దార్‌గా ఇంద్రాల మల్లేశం బాధ్యతలు స్వీకరణ

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో నూతన నయాబ్ తాసిల్దార్‌గా ఇంద్రాల మల్లేశం, శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈయన హుజురాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు మల్లేశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శంకరపట్నం కు నయా బ్ తాసిల్దార్‌గా బదిలీపై బాధ్యతలు స్వీకరించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం”

**- జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న పోరాట యోధుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం ఉదయం జరిగిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, అడిషనల్ జనరల్ మేనేజర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ చక్రవర్తి, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నాయకులు బోడభద్రు తదితరులు ఘన నివాళులు అర్పించారు.

## మృతుడి కుటుంబానికి ఎస్.బి.ఐ లైఫ్ చేయూత

**సూర్య, హుజురాబాద్**



ఎస్.బి.ఐ లైఫ్‌లో పాలసీ తీసుకొని దురదృష్టవశాత్తు మృతి చెందిన ఏడుమేకల రవికుమార్ కుటుంబానికి భీమా సొమ్ము 6.50 లక్షల రూపాయల చెక్కును అందించి ఎస్.బి.ఐ లైఫ్ ఆ కుటుంబానికి చేయూతగా నిలిచింది. వివరాల్లోకి వెళితే ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామానికి చెందిన రవి కుమార్ 2022లో హుజురాబాద్ ఎస్.బి.ఐ లైఫ్ లో స్మార్ట్ స్కాలర్ పాలసీ తీసుకున్నాడు. కాగా గత మార్చిలో రవి కుమార్ అనారోగ్యంకు గురై మృతి చెందాడు. దీంతో మృతుని భార్య కవిత కు హుజురాబాద్ ఎస్.బి.ఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ గంగిశెట్టి సుధాకర్, డిప్యూటీ మేనేజర్ శ్రీ రామోజీ నాగేశ్వర్ లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు రవి కుమార్ తన కూతురు ధృతి పేరుతో పాలసీ తీసుకున్నాడని, పాలసీదారుడు మృతి చెందడం వల్ల భీమా డబ్బులు 6.50 లక్షల రూపాయల డబ్బులు ఇవ్వడమే కాకుండా ఆయన కంపెనీకి చెల్లించాల్సిన డబ్బులను 23 సంవత్సరాలు ఎస్.బి.ఐ లైఫ్ చెల్లిస్తుందని అమ్మాయికి 25 సంవత్సరాలు వచ్చిన తర్వాత 75 లక్షల రూపాయలు ఎస్.బి.ఐ లైఫ్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుయం నగేష్, లైఫ్ మిత్ర అల్లమల్ల రాజు, కొత్తగట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి బీఆరెస్ నేత పరామర్శ

**సూర్య వేములవాడ**



‘టీవీ 5’ రిపోర్టర్ బుడెంగారి మహేష్ తల్లి బుడెంగారి మణెమ్మ మరణించగా, వారి కుటుంబ సభ్యులను గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కిషన్ రెడ్డి, మైలారపు రాము, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## రేషన్ దుకాణాలు పారదర్శకంగానే నిర్వహించారు

**సూర్య సిరిసిల్ల టౌన్**




రేషన్ డీలర్ల నియామకాలు ఎలాంటి అవినీతి జరగలేదని అధికారులు నిష్పక్షపాతంగా వ్రాత పరీక్ష నిర్వహించి ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశారని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలుముల స్వరూప, ఆడపు చంద్రకళ మాట్లాడుతూ సిరిసిల్ల డివిజన్ వ్యాప్తంగా రేషన్ దుకాణాల అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని ఇందులో ఎలాంటి అవినీతి అక్రమాలకు ఆస్కారం లేదన్నారు. బిఆర్ఎస్ బినామీల ప్రభుత్వమని, కాంగ్రెస్ ది ప్రజా పాలన ప్రభుత్వమని హితవు పలికారు. ఎమ్మెల్యే కేటీఆర్ కేకే మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇక్కడి ప్రాంతానికి కేటీఆర్ చేసింది ఏం లేదని ఇక్కడి వనరులను దోచుకుపోయిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ఇంకొకసారి కేకే మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, సుధారోజా, ఎండి అస్మ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్ సర్టిఫికెట్లను పంపిణీ

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్ సర్టిఫికెట్లను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి తో కలిసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణా రావు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని సదుద్దేశంతో ప్రజల శ్రేయస్సు దృష్ట్యా సహకారం చేస్తోందని కృష్ణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ కొంతం రాజం, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి వెంకటేష్ గౌడ్, డైరెక్టర్ రాజు, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్రెడ్డి, డైరెక్టర్ బూస రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు శశిందర్ రెడ్డి, సంజీవరెడ్డి, సాయిరెడ్డి, నాగునూరి గంగాధర్ గౌడ్, ముక్కెర రాజేష్, బండ్ల సరోజన, బెజ్జరపు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న పలు కార్మిక సంఘాలు

## -లాభాల్లో వాటా హక్కు సాధించింది ఏఐటియుసీ యే -ఏఐటియుసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని:** సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికులను ఇతర సంఘాలకు చెందిన కొంతమంది నేతలు లాభాల్లో వాటా విషయంలో తప్పుదోవ పట్టిస్తున్నారని వారు చెబుతున్న దాంట్లో ఏమాత్రం కూడా నిజం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసీ), గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి జిడికె-2వ బొగ్గు గని ఆవరణ లో జరిగిన గేట్ మీటింగ్, భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి బొగ్గు గని కార్మికులకు లాభాల్లో వాటా హక్కు సాధించింది ఏఐటియుసి అనే వాస్త విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, 1999 లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసిన 13 రోజుల సమ్మె సందర్భంగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మె వల్ల సంస్థ కు నష్టం జరుగుతుందని, కార్మికుల జీతాల నుంచి సమ్మె జీతం కట్ చేస్తానని అంటే అప్పుడు ముందుండి కొట్లాడింది ఏఐటీయూసీ అని గుర్తు చేశారు. చట్ట ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చి డిమాండ్ ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నామని, లాభాలు వస్తే ఏం ఇస్తారని తమ నాయకులు చంద్రబాబు నాయుడును అడిగితే వాటా ఇస్తానని ఒప్పుకోవడం జరిగిందని, ఆ విధంగా లాభాల్లో వాటా వచ్చిన విషయాన్ని సీతారామయ్య గుర్తు చేశారు. ఆ సమ్మె విరమణ తర్వాత కార్మికులు కష్టపడి పనిచేసి సింగరేణికి రూ.300 కోట్లు లాభం తీసుకువచ్చారని, మళ్ళీ ముఖ్యమంత్రిని కలిసి గతంలో ఇచ్చిన మాటను గుర్తు చేయగా, 10 శాతం లాభాల్లో అంగీకరించడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత నుండి లాభాల వాటా అనేది ఒక హక్కుగా మారి కార్మికులకు ప్రతి ఏడాది తాము గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్నా.. లేకున్నా ఇప్పించడం జరుగుతుందని, అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు సంస్థ ఆర్జించిన మొత్తం లాభాలను తెలియజేయాలనే ఉద్దేశంతో సంస్థ సాధించిన లాభాలను రూ.4701 కోట్లు గా ప్రకటించడం జరిగిందని, ఇందులో కంపెనీ అవసరాలకు, ఖర్చులకు పోను మిగిలిన రూ.2412 నికర లాభాల్లో 33శాతం వాటాను అక్టోబర్ 7న కార్మికులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 2009 నుండి 2024 వరకు ఉన్న సింగరేణి సంస్థ ఆర్జించిన వాస్తవ లాభాలు, నికర లాభాలకు సంబంధించి చార్ట్ ద్వారా కార్మికుల కు సీతారామయ్య వివరించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్, టిబిజికేఎస్ లు కార్మికులకు ఏం చేయకుండా వారి ఉనికి కోసం ప్రభుత్వం, గుర్తింపు సంఘం ఏఐటీయుసి మోసం చేసిందని కార్మికుల ను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి సమయంలో మొత్తం లాభాల నుండి ఏందుకు వాటా ఇవ్వలేదని ప్రశ్నించారు. కంపెనీ ఖర్చుల కింద కొంత డబ్బును తీయడం అనేది కొత్తేమి కాదని, కేవలం కార్మికులను అయోమయానికి గురిచేసి, వారి పబ్బం కడుపుకునేందుకు కొన్ని కార్మిక సంఘాలు ఆడుతున్న నాటకాలని ఆయన ధ్వజమెత్తారు. లాభాల వాటా విషయంలో కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అనేక పోరాటాలు, త్యాగాలు చేసి కార్మికుల హక్కులను సాధించిన చరిత్ర ఏఐటియుసి దే అనే వాస్తవ విషయాన్ని కార్మికులు గమనించాలని సీతారామయ్య కోరారు. ఈ నెల 29 న దీపావళి బోనస్ పై న్యూఢిల్లీలో చర్చలు జరుగుతాయని, లక్ష రూపాయలు బోనస్ ఇవ్వాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని చెప్పారు. ఇంకా ఈ సమావేశాల్లో ఏఐటియుసి నాయకులు వై.వి.రావు, ఎల్లా, జూపాక రాంచందర్, అక్బర్ అలీ, ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్ గతంలో నిన్ను ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేశారు విద్యాసాగర్ రావు

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్లవిద్యాసాగర్ రావును గతంలో కేసీఆర్ నిన్ను టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించాడో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలనీరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. శుక్రవారంపట్టణంలోనికృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని దొంగ ఓటు వేశాడని ఆరోపిస్తూ టిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మాజీఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను టీఆరెస్ పార్టీ నుండి బహిష్కరించిన విషయం నిజం కదా ఇది నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమిది అలాంటిది నువ్వు రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేయ డా న్నితీవ్రంగా ఖండిస్తున్నాం, నాలుగు సార్లు నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావు నీ కొడుకుని ఒకసారి గెలిపించారు.ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలా ల వెంకటరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సదానంద చారి, నేమూరి భూమయ్య, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ ,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుస రాజేశ్వర్ ,మాజీ సర్పంచ్ పుల్ల కిష్ట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రసాద్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.తెలంగాణ కోసం బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని యూసుఫ్ నగర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నివాళు లు అర్పించారు .ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ యొక్క పోరాట పటిమ ను తెలియజేస్తూ తను మన దేశ స్వాతంత్రం కొరకు పోరాటం చేసిన మహనీయుడు .అలాగే మన తెలంగాణా కోసం తన ఆస్తిని త్యాగం చేసి దేశం కోసమే తన జీవితాన్ని అర్పించిన మహనీయుడని తెలంగాణ కోసం మొట్టమొదట గా తన మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగ పురుషుడిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ సెక్రటరీ పృథ్వీదర్ స్త్రీ నిది మేనేజర్ మరియు గ్రామ అంగన్వాడీ ఉపాధ్యాయినిలు మంజుల, సుజాత, గీత, ఆశ వర్కర్స్ లయ, రాధ, కళ, గ్రామ సి ఎ లు సమీన, మాధురి, రాజు, లుపల్గొన్నారు.

## వయోవృద్ధుల హక్కులు, పోషణ్ దినంపై అవగాహన

**సూర్య జగిత్యాల**




అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి పాత బస్టాండ్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహం వరకు వయోవృద్ధుల హక్కులు, పోషణ రోజు పై అవగాహనా వాకతాన్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సమాజంలో వృద్ధుల గౌరవం వారి శ్రేయస్సు కొరకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ మాట్లాడుతూ వయోవృద్ధుల సుధీర్ఘ ఆరోగ్యవంతమైన జీవితం కొరకు మంచి ఆహారపు అలవాట్లు, అదేవిదంగా శారీరక వ్యాయమ అలవాట్లు అవసరమని, నడక హృదయ ఆరోగ్యానికి, రక్త పోటును అదుపులో ఉండటానికి, ఒత్తిడి తగ్గించడానికి, మెదడు చురుకుదనంకి, మేలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్, వారి బృందం, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు గంగరాజం వారి బృందం, జగిత్యాల సిడిపివో ఎ.మమత, సీనియర్ సహాయకులు బి.చంద్ర మోహన్, డిసిపివో హరీష్, ఎఫ్ ఆర్ ఓ ఎం.కొండయ్య, సూపర్ వైజర్లు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## ఈనెల29న కొండగట్టులో ఆలయ అర్చకులకు సన్మానం

**సూర్య-కోరుట్ల**

ఈ నెల 29ఆదివారం బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ప్రధాన ద్వాదశ దేవాలయాల అర్చకులకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న అర్చకులకు కొండగట్టు బృందావన్ రిసార్ట్ వేదికగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రిసార్ట్ అధినేత మర్రిపెల్లి కొండల్ రావు, సంక్షేమ వేదిక కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం రాజ్ ఉజ్వల తెలిపారు. కోరుట్ల లో జరిగిన విలేఖరుల సమావేశం లో పాల్గొని సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాసు లు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా తత్త్వం చారిటబుల్ ట్రస్ట్ అధినేత బంగారయ్య శర్మ, శృంగేరి ఆస్థాన పండితులు పురాణ వాచస్పతి పురాణం మహేశ్వర శర్మ,అథితులుగా బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మి నరసింహచార్యులు, మారుమాల వెంకట రమణ శర్మ,నంబీ వేణుగోపాలా చార్య, కౌశిక్ ,విష్ణుదాస్ ,శ్రీ కాంత్ ,సంఘ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ,కోశాధికారి మహిళా సభ్యులు అన్ని జిల్లాల నుండి సంఘ సభ్యులు అర్చకులు హాజరవుతారని బ్రాహ్మణ మిత్రులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమం లో బ్రాహ్మణ మిత్రులు వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తారని ఇంకా ఎవరైనా ఆసక్తి ఉన్న వారు 7382171021,9059550280 నెంబర్లకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## తెలంగాణ చిరస్మరణీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణములో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,సంఘ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,సామల్ల సతీష్,కుల బాంధవులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మామిడాల లక్ష్మీనారాయణ, మ్యాకల కాంతారావు,ఆడేపు రాజీవ్,మ్యాకల రమేష్, కడకుంట్ల జగదీశ్వర్, అనుమల్ల చంద్రతేజ,దాసరి రాజు,మామిడాల కళ్యాణ్ ,మచ్చ మహేష్, తుమ్మ రాజేశం,దాసరి గంగాధర్,గాజంగి అశోక్,గోపాల్ జి,జక్కుల చంద్రశేఖర్,మాచర్ల మారుతి,కట్టెకోల రఘు, లక్ష్మీనారాయణ, అష్టవ ఎవాడ పెద్దలు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**




స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు సందర్భంగా మండల కేంద్రం బ్యాక్ చౌరస్తా వద్ద చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేని అని కొనియాడారుఈ కార్యక్రమంలోపద్మశాలి సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పంట సాగు పై రైతులకు సూచనలు

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని శ్రీరాములపల్లి గ్రామం లో శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేంద్రప్రసాద్, సాధ్వీ లు వరి,పత్తి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగ వరి లొ గోధుమ రంగు, మచ్చల తెగులు, సుడిదోమను గుర్తించారు. సుడిదోమకు డైనటోఫ్యూరాన్, ఎకరానికి 80, గ్రాములు, లేదా పైమెట్రిజన్, ఎకరానికి 120,గ్రాములు, గోధుమ రంగు, మచ్చ తెగులు కు 200, మిల్లిలీటరు, ప్రోపికోనజాత ను ఎకరానికి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో రావేప్ విద్యార్థినిలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**సూర్య,రాయికల్**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై,విద్య అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలనీ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి రాఘవులు ని సమావేశం అనంతరం కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.వి.రమణి,ఫిజికల్ సైన్స్ ఫోరమ్ తరపున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, పొన్నం రమేష్, గాజంగి రాజేశం,చిలువేరి విజయకుమార్, రాజమల్లయ్య,జీ వనరెడ్డి, ముక్కెర శేఖర్,మల్లేశం, అమరేందర్,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, వేముగంటి గిరిధర్,పద్మ,శంకర్,తోట శంకరయ్య, రమాదేవి, వేణుమాదవ్, మనోహర్, తాటిపెల్లి వేణుగోపాల్,సిరిపురం మహేష్,శైలజ సరోజన, హుస్సేన్, ఖమారుద్దీన్,సి ఆర్ పిరాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగానికి ప్రతీక

## - ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుడు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్రసమరయోధులు ,అణగారిన వర్గాలకు భీష్మ పితామహుడు, బలహీన వర్గాల ఆశా జ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ అని , త్యాగానికి నిజమైన ప్రతీకగా బాపూజీ నిలిచారని, ఆయన చూపిన మార్గం ఆదర్శనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు . శుక్రవారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన తొలి తరం ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా పక్షాన ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్టు చెప్పారు. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి హైదరాబాద్ సంస్థానపు పోరాట ఉధృత స్వభావాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన ఉద్యమ కెరటం కొండా లక్ష్మణ్ బాపూజి అని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులు , గైర్ ముల్కి ఉద్యమంలో గర్జించిన ఏకైక తెలంగాణ వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం లాంటిదన్నారు. ఇట్టి కార్యక్రమంలో , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, దండు కొమరయ్య, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, అడి చర్ల రాజు, గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సూర్య మల్యాల



మండల కేంద్రం రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కళ్యాణలక్ష్మి షాది ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి మాజీ జెడ్పిటిసి దారం అది రెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్యాలసింగల్ విండో చైర్మన్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్ నేరెళ్ల సతీష్ రెడ్డి కంచర్ల లక్ష్మణ్ చారి దిండు ప్రవీణ్ కుమార్ శనిగరం తిరుపతి ముత్యాల నర్సింహారెడ్డి దూడంరామాంజనేయులు ఆగంతపు వంశందర్ తాళ్ల హరినాథ్ నల్లపు మల్లేశం మర్రి లక్ష్మణ్ పాల్గొన్నారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

సూర్య ఎండపల్లి



కొండా లక్ష్మణ్ బాపూజీ 19వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర ఉద్యమంలో నిజాం వ్యతిరేకంగా తెలంగాణ తొలి దశ ఉద్యమంలో ప్రముఖ పాత్ర ఊహించి దేశ సేవకై అంకితమైన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు గణేష్ తిరుపతి రాజేందర్ కిరణ్, తునికి రవి సామల రవి ఆడే మల్లేష్ మడిగేలా ఆగయ్య, రాజు, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

**గుడిసెల పేట గ్రామపంచాయతీ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి**

ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను గోడిసెల పేట గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హఫీజ్ , కందికట్ల రాజేశం , బద్రి చంద్రయ్య వీరగోని శంకరయ్య బద్ధపురి హరీష్ చింతకింది రాజు వీరగోని విజయ్ , తాల్ల అంజి అరికిళ్ళ నరసయ్య గ్రామ ఏ.ఎన్. ఎం, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

సూర్య సైదాపూర్



కరీం నగర్ జిల్లా సైదాపూర్ మండలం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువ లేనిదని ఇచార్జి ప్రధానోపా ధ్యాయులు హన్మడ్ల భాస్కర్ అన్నారు. మండ లంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమా లవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హన్మాండ్ల భాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. 1969లో తెలంగాణ తొలిదశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి అని కొనియాడారు. దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేళ స్వరాష్ట్రాన్ని మాత్రం ఆయన చూడలేకపోయారని అన్నారు. మూడు దశల ఉద్యమాలకు ఊపిరి పోసిన మహనీయునిగా కొండ లక్ష్మణ్ బాపూజీ చరిత్రలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరి సుధాకర్ గూడూరి రవీందర్ రెడ్డి రొడ్డ సుజాత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాండ్రియాల ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

సూర్య - కథలాపూర్



మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాండ్రియాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ రెడ్డి తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యలచే నిర్వహించగా లయన్స్ జిల్లా కో – ఆర్డినేటర్ వైద్యుడు గంద్ర డిలిప్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో 110 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 42 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని రేకుర్తి హాస్పిటల్ కు పంపించడం జరుగిందని పేర్కొన్నారు. పలువురికి ఉచితంగా కంటి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎల్లాలు ప్రతాప రెడ్డి, కోశాధికారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచి గడీల గంగప్రసాద్, మాజీ వైస్ ఎంపిపి కిరణ్ రావు, లయన్స్ క్లబ్ సభ్యులు మామిడిపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఆల్లె పరమేశ్వర్, రిక్కల సంజీవ రెడ్డి, ఆడేపు మధు కొమ్ముల కిసాన్ రెడ్డి, మస్కు శ్రీనివాస్, ఉరుమడ్ల చారి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

సూర్య కొత్తపల్లి



కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించారు. లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ సభ్యులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంబరాలు

సూర్య-గోదావరిఖని:

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లాభాల వాటా క్రింద రూ.5 వేల దసరా బోనస్ ప్రకటించడం పట్ల ఆ కార్మికుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్ లో మద్దెల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దల చిత్రపటాలకు కాంట్రాక్ట్ కార్మికులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ వచ్చేలా కృషి చేసిన ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగాం శ్రీనివాస్, ఉలంగుల రమేష్, మోహిద్ సన్నీ, ఓరుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

సూర్య పెగడపల్లి

మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం జీవో 25 రద్దు చేయాలని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పెండింగ్ బిల్స్, డిఏలు, పిఆర్సి, ప్రతి తరగతి ఒక ఉపాధ్యాయుడు, ఫ్రీ ప్రైమరీ తరగతులు, బీఈడీ ఉపాధ్యాయులకు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు కట్ల రమేష్ , సాగర్, వెంకటేశం, మునీందర్, నరసయ్య, కృష్ణవేణి, మయూరి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

సూర్య -కోరుట్ల

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపుజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోకొండా లక్ష్మణ్ బాపుజీ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాపూజీ స్వతంత్ర పోరాటం, తెలంగాణ తొలిదశ ,మలిదశ ఉద్యమాలలో పోరాడిన మహనీయుడని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ వారంలో ఒకసారి చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగానికి తోడ్పాటును అందించాలని అన్నారు.

## బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి సంఘ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,మండల అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కౌన్సిలర్లు ఏం బేరి నాగభూషణం, ఆడెపు మధు ,పేర్ల సత్యం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బలిజ రాజారెడ్డి, నాయకులు పెరుమానుల సత్యనారాయణ, అంతడుపుల నరసయ్య , చింత రూప లతా ,అశోక్, మచ్చ కవిత, కస్తూరి రమేష్, పేట భాస్కర్, నే మూరి భూమయ్య, రాజోలి సదానంద చారి, పద్మశాలి సంఘం నాయకులు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



స్వాతంత్ర సమరయోధుడు తొలి దశ తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మహనీయుని విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అర్పించినారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నగర మైనారిటీ అధ్యక్షులు షౌకత్, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్, 14 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, 5వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అస్మత్ అలీ, 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెల్లోజీ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు అనుమల్ల ఉమశంకర్ మైనార్టీ నాయకులు నయీమ్ పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

సూర్య కరీంనగర్ టౌన్



కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నా రోజు రాకేష్ చారి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాస్ సంజీవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మరియు బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వనరుల దోపిడీని అరికట్టేదెప్పుడు అమాత్య?

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ ప్రాంతానికి సంబంధించిన వనరులన్నీ దోపిడీకి గురవుతున్నాయని ఎన్నికల ముందు ఊదరగొట్టిన మంత్రి వనరుల దోపిడీని ఎప్పుడు అరికడతారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్ ప్రశ్నించారు. శుక్రవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడి వనరులన్నీ వినియోగించుకునేలా చేస్తా అని మాటిచ్చిన శ్రీధర్‌బాబు మాటలు నీటి మూడలయ్యాయని ఆయన ఆరోపించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గ వ్యాప్తంగా సాండ్ ట్యాక్సీని రద్దు చేయించి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు



స్థానికుల అవసరాలకు ఇసుకను ఉచితంగా తీసుకెళ్లడానికి అనుమతి ఇప్పించారని ఆయన తెలిపారు. మరి ఒక ఎమ్మెల్యేకు ఇసుక ఫ్రీ ఇప్పించే అంశం సాధ్యమయినప్పుడు ముఖ్యమంతి తర్వాత ముఖ్యమంత్రిగా చెప్పుకునే శ్రీధర్‌బాబుకు మంథనిలో ఇసుకను ఫ్రీ ఇప్పించడం ఎందుకు సాధ్యం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలిచ్చి ఎన్నికలయ్యాక నిర్లక్ష్యం వహించడం మంత్రికి పరిపాటిగా మారిందన్నారు. మంథనిలో సాండ్ టాక్సీ ద్వారా ట్రాక్టర్ యజమానులకు ఒక ట్రిప్‌ను మించి రాకపోవడంతో వారు డ్రైవర్ జీతం కూడా కట్టలేని పరిస్థితిలో ఉండగా మరోవైపు సాండ్ టాక్సీ ద్వారా ఇసుకను తెచ్చుకునే సామాన్య ఇంటి నిర్మాణదారులకు అధిక ధర పడుతూ దోపిడీకి గురవుతున్నారని ఆయన తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆరు గ్యారంటీల్లాగే ఇసుక ఫ్రీ హామీని కూడా గాలికొదలకుండా తక్షణం పెద్దపల్లి ఎమ్మెల్యే అమలు చేయిస్తున్న తరహాలో ఇసుక ఫ్రీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, నాగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ఆదరించకుంటే జైలు..ఆస్తులు వెనక్కి

**- వయోధికులపై వేధింపుల నుంచి రక్షణ.**

**సూర్య జగిత్యాల 07**



ఆస్తులను తమ పేర రాయించుకున్న కొడుకులు,కూతుర్లు ఆ తర్వాత,తమ తల్లిదండ్రులని ఎలాంటి కనికరం లేకుండా పోషణ,వైద్య ఖర్చులు పెట్టక పట్టించుకోవడం మానేస్తున్నారు. అలాంటి ఘటనలు జగిత్యాల జిల్లాలో అనేకం తెలంగాణ అల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,వారి సంఘ ప్రతినిధుల చొరవ తో వెలుగు చూస్తున్నాయి.వయో వృద్ధుల సంరక్షణ చట్టం లో ప్రభుత్వం ఇటీవల జీ.ఓ.ఎమ్మెస్ నెంబర్.40 ద్వారా జారీ చేసిన పలు ప్రయోజనకర సవరణలు వృద్ధతల్లి దండ్రులను నిరాదరిస్తున్న కనికరం లేని కొడుకులకు, కూతుర్లకు,ఎ౼ారసులకు తగు చట్టపర చర్యలకు దోహద పడుతోంది. జగిత్యాల జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో వయో వృద్ధుల సంరక్షణ చట్టం కిందవృద్ధ తల్లిదండ్రులను విస్మరిస్తున్న వారిపై ట్రిబ్యునల్ చైర్మన్ లు అయిన జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో ఆనంద్ కుమార్, మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ లు చట్టపర చర్యలు సత్వరం తీసుకుంటూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,వారి సంఘ ప్రతినిధులు గౌరిశెట్టి విష్వనాథం,వెల్ముల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారులు పి.సి.హన్మంత్ రెడ్డి,పబ్బా శివానందం,గంటేడి రాజ్ మోహన్,ఎన్ .లక్ష్మీ నారాయణ లు చెబుతున్నారు. వయౌవృద్ధులను నిరాదరిస్తున్న కేసుల్లో ట్రిబ్యునల్ చైర్మన్ లు అయిన ఆర్డీవో లు ఇచ్చిన తీర్పులు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తీర్పులు పాటించని వారికి జైలు శిక్షకు గురవుతారని హెచ్చరిస్తున్నారు. కోరుట్ల డివిజన్ లో ట్రిబ్యునల్ తీర్పు పాటించని కనికరం లేని కుమారుడిపై అక్కడి ఆర్డీవో 3 నెలల జైలు శిక్ష కు ఉత్తర్వులు జారీచేశారు.

## మండల విద్యాధికారిని సన్మానించిన మాజీ ఎంపీపీ, జడ్పిటిసి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ మల్లేష్ ను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, జెడ్ పి టి సి లంక సదయ్యలు కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించారు. విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎస్ మల్లేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇటీవల ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికైన ముంజాల హరికృష్ణ ను శాలువాతో సత్కరించారు.వారి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, ఆరేల్లి రమేష్, చలిగంటి రామచంద్రం తదితరులున్నారు.

## మాల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మాల ఆత్మగౌరవ సదస్సు ను ఈనెల 29న ఎన్టిపిసి లక్ష్మీనరసింహ గార్డెన్ లో ఏర్పాటు చేసినట్లు మాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బుద్ధం డానియల్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు తెలిపారు. సదస్సుకు సంబంధించిన పోస్టర్ను శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మాల కుల బంధువులు, ఉద్యోగులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో వివిధ డిమాండ్లపై చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. సదస్సుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, కె ఆర్ నాగరాజు, మేడిపల్లి సత్యం, మాల వర్గానికి చెందిన ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల వెంకటస్వామి, కూడె అంజయ్య, సంయుక్త కార్యదర్శి ముడుసు లక్ష్మన్, కోశాధికారి కోడి సంజీవ్ రావు, కనుమల్ల కొమురయ్య, దుస్స అశోక్ కుమార్, పండుగ భాను తేజ, గుడిసెల భీంసేన్, తదితరులు పాల్గొన్నారు.

## పెరియార్ రామస్వామి మ్యూజియంను సందర్శించిన బీఆర్ఎస్ బీసీ ప్రతినిధి బృందం

**సూర్య మంథని**



తమిళనాడులో బీసీ రిజర్వేషన్ల అధ్యయనం కోసం మాజీ స్పీకర్ మధు సూదనాచారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాపరిషత్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో పాటు చెన్నై బయలుదేరిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం శుక్రవారం పెరియార్ రామస్వామి మ్యూజియంను సందర్శించింది. అందులో భాగంగా పెరియార్ రామస్వామి జీవిత చరిత్రను మననం చేసుకోవడంతో పాటు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని ఈ సంధర్బంగా వారు తెలిపారు. అసమానతలను రూపుమాపడం కోసం అహర్నిశలు కృషి చేసిన ఈవీ రామస్వామిని తమిళులంతా పెరియార్ (గౌరవనీయుడు) అని పిలవడంతో పెరియార్ రామస్వామిగా స్థిరపడిపోయారు. జీవితమంతా సమానత్వం కోసం కృషి చేసిన పెరియార్ రామస్వామిని ఆదర్శంగా తీసుకుని తమ బీసీ ప్రతినిధి బృందం ప్రజల కోసం నిరంతరం ముందుకు సాగుతుందని ఈ సంధర్బంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు.

## జలవిద్యుత్ ప్రాజెక్టు హూవర్ డ్యామ్ ను సందర్శించిన ఉపరాష్ట్ర ముఖ్యమంత్రి, సింగరేణి డైరెక్టర్ సి ఎం డి బలరాం

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**

2. అమెరికాలోని నెవాడా అరిజోనా రాష్ట్రాల సరిహద్దులో కొలరాడో నదిపై ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మించిన అతి పెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు హూవర్ డ్యామ్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్ సందర్శించారు ఫెడరల్ ప్రభుత్వ అధికారులు ప్రాజెక్టు వివరాలను వారికి వివరించారు ఆర్క్ గ్రావిటీ నిర్మాణం 1931-36 మధ్య తీవ్ర కొరత ఉన్న కాలంలో నిర్మించబడింది ఇది ఒక ఇంజనీరింగ్ అద్భుతం ఇక్కడ ఉన్న 17 జనరేటర్ల ద్వారా 2080 మెగావాట్ల జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది తద్వారా మూడు రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తుంది హూవర్ డ్యామ్ ప్రాంతంలోని మూడు ప్రధాన పట్టణాల్లోని 80 మిలియన్ల ప్రజల తాగునీటి అవసరాలను తీరుస్తుందని వారు వివరించారు 726 అడుగుల ఎత్తు 1244 అడుగుల పొడవైన ఆనకట్ట పూర్తి నీటి నిలువ సామర్థ్యం కలిగి ఉండగా 185 కిలోమీటర్ల నీటిని విస్తరించి ఉన్న ఒక పెద్ద కృత్రిమ సరస్సుగా వర్ణించబడింది ఏటా 80 లక్షల మంది పర్యాటకులు దీనిని సందర్శిస్తారని చెప్పారు ఈ సందర్బంగా జలవిద్యుత్ ఉత్పాదకత యంత్రాల సామర్థ్యం నీటి లభ్యత దశలవారీగా ఏర్పాట్లు అయినవి.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు కరీంనగర్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ ఎ. నిర్మల కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన వారిలో కొండ లక్ష్మణ్ బాపూజీ ఒకరు అని అన్నారు . అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ డా. జి వెంకటరాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఇచ్చిన. " జై తెలంగాణ "నినాదం ప్రజలందరిని మమేకం చేసింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కృష్ణవేణి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఉమాదేవి, మమత, కరుణ, నిర్మల, జలజ, మాధవిలత, హుమేర, ఎన్ఎస్ఎస్ వాలింటర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పర్యాటకంలో జగిత్యాల జిల్లాకు తృతీయ స్థానం

**- అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**- జిల్లాలో మరింతగా టూరిజం అభివృద్ధి చేస్తాం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరల్డ్ టూరిజం సెలబ్రేషన్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో జగిత్యాల జిల్లాకు తృతీయ స్థానం లభించగా కలెక్టర్ బి, సత్య ప్రసాద్. అవార్డును అందుకున్నారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్బంగా మంత్రి జూపల్లి కృష్ణా రావు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ రాష్ట్ర స్థాయి లో తృతీయ బహుమతి తో పాటు లక్ష రూపాయల నగదు అందుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి లో రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం - 2024కార్యక్రమంలో కలెక్టర్ ఈ బహుమతి ని అందుకున్నారు. కొండగట్టు, కోటిలింగాలు 8 జిల్లాలు ఎనిమిది మండలాల్లో కలుపుకొని గోదావరి, బీర్పూర్ మండల్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న రోల వాగు ప్రాజెక్టు కానీ అన్ని ప్రాజెక్టుల్లో మనకు టూరిజం పుష్కలంగా ఉన్నాయి మా స్థాయిలో గ్రౌండ్ లెవెల్లో పూర్తిగా అవేర్నెస్ కల్పిస్తూ టూరిజాన్ని ఎంకరేజ్ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు డా.బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ఆవరణలోని సమావేశ మందిరములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి వేడుకలకు కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ) కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతి రెడ్డి,డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎ. విలాస్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య, కరీంనగర్ - 2 డిపో మేనేజర్ వి. మల్లయ్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో జోనల్, రీజనల్ ఆఫీసు సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

**సూర్య, చొప్పదండి**



పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యం లోశు క్రవారం స్వాతంత్ర్య సమరయోదులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కారులు కొండ లక్షణ్ బాపూజీ జయంతి వేడుకలు చేనేత సహకార సంఘం భవన్ ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి సాంబయ్య విజయలక్ష్మి హాజయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దండె రాజయ్య, ఇప్పనపల్లి సాంబయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్,పవర్ లూం యాజమాన్య సంఘం అధ్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్స్ మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమల్ల నర్సయ్య, క్యాతం పురుషోత్తం పెంటి భూమయ్య, కళ్యాడపు శ్రీనివాస్ జక్కని మల్లేశం, చేనేత సహకార సంఘం కార్మీకులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత త్రాగునీరు రావడం(కుళాయి) లేదు.

**- ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ కి రిజిస్టర్ పోస్ట్ చేసిన ఆర్టీఐ రక్షక్**

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం కుమ్మరి పల్లి గ్రామంలో సురక్షిత మంచినీటి భావి నీరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రజలకు అందడం లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చ్చేశారు గ్రామానికి చెందిన యువకుడు,ఆర్టిఐ రక్షక్ మండల అధ్యక్షుడు తునికి నాగరాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామస్తులు అందరూ గ్రామంలోని మంచినీటి బావి నీరు వాడేవారని, ప్రస్తుతం దాని చుట్టూ కాంక్రీట్ స్లాబ్ పోయగా గ్రామానికి అనుసంధానంగా పైపులు ధ్వసం కావడంతో గ్రామస్తులకు సురక్షిత మంచినీరు రావడం ల్దేదని, యిట్టి విషయం సదురు గుత్తేదారును మరమ్మత్తు చేపించామని కోరగా, అయన నా బిల్లు వచ్చే దాక నీటి కనెక్షన్ పునరుద్దరించను అని నిర్లక్ష్యం వహించడంతో, గ్రామస్తులకు మంచినీరు అందక ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుని గ్రామస్తులకు సురక్షిత త్రాగు నీరు అందేలా చూడవలసింది గా ఆయన అన్నారు.